# దేవుని యొక్క వరములు ఎల్లప్పుడు వాటి స్థానములను కనుగొంటాయి

## (God's Gifts Always Find Their Places)

జఫర్‌సన్‌విల్, ఇండియానా
డిసెంబర్ 22 1963, అమెరికా

1. సహోదరుడా నెవిల్, నీకు కృతజ్ఞతలు. (సహోదరుడా, దేవుడు మిమ్ములను దీవించును యని సహోదరుడు నెవిల్ చెప్పెను. సంపా.) ప్రభువు నిన్ను దీవించును సహోదరుడా!.

స్నేహితులారా, సాయంత్రంపు శుభములు! కొద్దిసేపటి క్రితమే, యిపుడు నేను చేరాను. మరియు నును వచ్చి "సంతోషకరమైన క్రిస్మస్" మీకు అందరికి తెలుపగలనని నేను అనుకున్నాను.

2. కాబట్టి ప్రభువు యొక్క వాక్యము మీద మాట్లాడు గంభీరమైన ఈ తరుణము నాకు లభ్యమౌతుందని నాకు తెలియదు. సహోదరుడు నెవిల్ నన్నడిగాడు, నేను వినియోగించుకొనునవి క్రిస్మస్ పాటములు అందులో యొకటి ఫీనిక్స్‌లోను మరియు అక్కడ టూసన్‌లోను మరియు ఆ చుట్టూరునున్న పలు స్థలములలోను, ఒక క్రమమైన క్రిస్మస్ వర్తమానము అనేకములు నా యొద్దయున్నవి. ఈమధ్యనే నేను అక్కడ కొలరాడో వెళ్తున్నప్పుడు ప్రభువు నా మనస్సులో పెట్టిన ఒక చిన్న దానిని, దానిపైన నేను మాట్లాడ ఆశించుచున్నాను.

3. క్రిస్మస్ సమయాన్ని గూర్చి ఒకటి నేను ఆలోచన చేయుచుంటిని. అయిదు లేక ఆరు చిన్న స్థలాలలోకి వెళ్ళిపోయి, కొన్ని లేఖనాలు తదితర మైనవి యిక్కడ గుర్తులు పెట్టుకున్నాను...నాకు తెలియదు...సహోదరుడు నెవిల్ మరియు ఇతర సేవకులు ఆలాగు చేస్తారని అనుకుంటాను. మీరు...ఒకటి మీ యొద్దకు వచ్చినట్లుగా అనిపించినపుడు అది మీరు టూకీగా వ్రాసుకుంటారు. కొంచెంసేపు ఆగుతారు. క్రింద పెడతారు. నేనది కాగితపు ముక్కపైన పెడతాను, కేవలం చిన్న కాగితపు ముక్కమీద పెడతాను, తరువాత, ఒక సమయములో వాటిని కూర్పుచేసి, యిక్కడ నుండే వెనుకకు

చూచి “నేను పట్టుకున్నది యిపుడిది, ఏమైయుంటుంది అని అంటాను. మమ్ములను త్వరగా పిలుచునపుడు, అది ఆవిధంగా యుండును. అవునా!.

4. అలాగు యుండెడిది, నేను…నేను చిన్నవానిగా యుండినపుడు, నేను… నా మనస్సు నిండియుండెడిది. ఇది ఇపుడేయని తలంచువాడను. నేను నిదానించేవాడను కాదు. “పది రోజుల క్రితం నేను ఫలానా ఫలానా స్థలములో యుంటిని, అదీ పాఠము. ఇక్కడకు అది వచ్చింది, యిక్కడకు అది వెళ్ళింది” అని ఆలోచించాను.

5. మీకు తెలుసా, కొన్ని మైలు రాళ్ళను నేను దాటితిని గనుక, సహోదరుడు హిగన్‌బొదమ్ కొన్ని నదులు దాటియున్నాడు. ఇక, ఆ దారిన ఎన్నడూ రారు యని అన్నట్లుగా అది యున్నది. రహదారిపైన కొంచెం దూరంగా ఎక్కుతున్నట్లుగా యుంది. అయితే అది…కొద్దిసేపటి క్రితం సహోదరుడు నెవిల్ చెప్పినట్లుగా, “మనము గృహమునకు దగ్గర దగ్గరగా చేరుకుంటున్నాము”. అని చెప్పినట్లుగా…

6. తిరిగి గృహమునకు వచ్చుట మంచిది. నేను వెనుకకు వస్తున్నాను. ఎందుకనగా భయంకరమైన మంచు. మరియు అక్కడ…రహదారి మీద దుస్సంఘటనలు తదితరమైనవి జరుగుట నేను విన్నాను. వారిలో చాలా మంది ప్రజలు చచ్చిపోతున్నారు. ఇపుడు, రాత్రికి తరువాత నూతన సంవత్సరమునకు మధ్య, ఎంతమంది అమెరికావారు, ఎన్ని వందలమంది ప్రాణములు పోగొట్టుకున్నారో ఆలాగు ఆలోచనచేయ్! మీకు తెలుసా? ఈ రాత్రి మనలో కొందరు యిక్కడే యుండవచ్చును. మరియు అది మనయొక్క స్థితిని బట్టి అది…అది ఆధారపడుతుంది. ఇది దుఃఖకరమైన దేశము, ప్రతియొక్క చోట విషాదమేయున్నదని ఈ సహోదరుడు చెప్పాడు. మరియు మనయొక్క జండా ముప్పయ్ దినాల నుండి విషాద సూచకంగా క్రిందకి దిగి ఎగురుతూనే యున్నది. అసలు ఎత్తు నుండి క్రిందకు దించబడి వ్రేలాడుచున్నది. ఇందతా ఎందుకనగా పాపము వలన మరియు దేవుని యొక్క మార్గములను–కార్యములను స్వీకరించకపోవుట వలన జరుగు చున్నది.

7. చివరకు, ఒక వ్యక్తితో మనము అసమ్మతిగా యుంటే, సహోదర ప్రేమతో అది యింకా చేయకపోతే, అపుడు...గమనించారా? క్రీస్తు హృదయంలో ఉన్నట్లయితే అపుడు నీవు మనుష్యునితో ఎంతగా భిన్నంగా యుండినా ఫరవాలేదు. నీవు యింకా అతని కొరకు ప్రేమను కలిగియుంటావు మరియు గౌరవిస్తావు. అనేకసార్లు నేను అనేకమందితో సమ్మతించను. అయితే అయినను, ఎవరితోను నేను ఎన్నడైనను అసమ్మతిగా యున్నట్లు అనిపించలేదు. ఎప్పుడూ ఆలాగు నేను తలంచి, నా చేతులు అతని చుట్టు యుంచి "నా సహోదరుడా అని పిలచి, నేను చేయగల్గిన ఉపకారము చేయుటకు ప్రయత్నిస్తాను". నేను అతనితో ఆవిధముగా సమ్మతించను ఎందుకనగా అతడు...ఏమి నమ్మియున్నాడో, అతని వలె దానిని నేను నమ్మలేదు గనుక దానిమీదనే నేను ఒకవేళ అసమ్మతితో నుంటున్నానని నేను అనుకుంటున్నాను. అయితే...ఇప్పుడైతే, తన యొక్క పద్ధతిని అతడు నాకు ఏవిధముగా రూపకల్పనచేయుచుండెనో ఆ విధముగనే నా యొక్క పద్ధతిని నేను రూపకల్పన చేయుట మరియు వాటిని ఏకముగా కలిపి, మిశ్రమం చేసి ఏది పొందితిమో చూస్తాము. అయితే ఆ విధముగా అసమ్మతి యుండును. అదెంతవరకు వచ్చినదో అంతవరకు...మేమేన్నడు కోపము తెచ్చుకోము. అపకారము చేయుటయైనను లేక ఏదైన పాడు చేయుటయైనను కోరము. లేక ఇంకా ఏదైనను చేయము. మేమెప్పుడును కూడా కట్టుటకే ప్రయత్నిస్తాము.

8. చల్లని వాతావరణం యిక్కడ కొనసాగుతుంది. మనకు అలాగున్నది కదా? నేను టూసన్‌ను వదలినపుడు డెబ్బయ్ రెండు, సూర్యుడు అస్తమించి చీకటిపడినపుడు, అది యింకా అరవై తొమ్మిది. కనుక, కాబట్టి యిక్కడకు, వెనుకకు తిరిగివచ్చితిని. అంతా నేను వణికిపోయాను, మీకు తెలుసా! నేను...అదంతా మంచు దారి సున్న డిగ్రీలకు తక్కువ. మంచు గడ్డలు ప్రతీది, అదంతా తిరిగి నేను అనుభవించ వలసియుంటుంది. అలాటి చిన్న దారిమీద మీరు ఏవిధంగా "వాతావరణ పరిస్థితులకు" అలవాటుపడ్డారో, అదెంతో వింతగా ఉంది. నేను మిమ్ములను విడచినప్పటి నుండి పరిస్థితులు తట్టుకొనుట ఎంతో కష్టతరముగా యుండెను. నాకు...ఒక ముక్కు ఎముక

నెప్పి లాటిది యున్నది. యిక్కడున్న శీతోష్ణస్థితిలో-మరియు నేను పెద్ద వాడనౌతున్న కొలది...నేను యిక్కడే పుట్టితిని, యిక్కడనే పెరిగాను. అయితే మీరు గమనించితే, మీరు యౌవనస్తునిగా యుండినపుడు, మీరు యొకటి కల్గియుంటారు. మీరది పడగొట్టగల్గుతారు. అయితే మీరు పెద్దవారైపోతే, అక్కడ యొకటి యుండుట మీరు కనుగొనలేరు. అది యుండెడిది. దానిని గూర్చి మీరు మరచిపోతారు. మీరు...మీరు చిన్నబిడ్డగా యుండినపుడు త్రోసివేసి నట్లుగా- అది త్రోసి వేయలేరు. కనుక, అది అలాగుండుట నేను చూశాను. ఆ వేడి వాతావరణము, ఒక వృద్ధునికి ఒకవిధంగా కొద్దిగా సహాయ పడుతుంది.

9. అక్కడ ఒక చిన్న బిడ్డగా ఆ యుటిక పైక్ యొద్దనుండి దిగివచ్చుట నాకు జ్ఞాపకమున్నది (ఏడు, ఎనిమిది, పది, పండ్రెండు, పదునాలుగు సంవత్సరముల వయస్సు) కాళ్ళకు చెప్పులు లేవు (టెన్నిస్ షూస్), అది ఎనిమిది పది తక్కువ. టెన్నిస్ జోడుతో ఉంటిని, అందులో నుండి కాలి బొటన వ్రేళ్ళు బయటకు వచ్చినవి. మరియు...అది యిక్కడ వీధుల్లో నడిచినట్లుండదు. కానీ ముక్కలు ముక్కలు మంచుగడ్డలు యున్నవి. ఏలాటి యాంత్రిక బండ్లు రావు. ఒక్కొక్కసారి బరువుల బండి జాడ గురుతులు యుండవచ్చునేమో. లోపల చొక్కాయి ఏమి లేకుండ, ఒక పాతకోటు వేసుకొని ఈవిధంగా దాని పిన్ను పెట్టుకొని యిపుడేమి యున్నదో అది తప్ప మరొకటి కాదు. నా మోకాళ్ళ వరకు తండతోనున్నాను. అదేమి ఆలోచించకుండ ముందుకు వెళ్తూనే యున్నాను. గమనిస్తున్నారా, అలాటి చల్లదనం అది, షుమారు నలభై-అయిదు సంవత్సరాల క్రితం విషయం అది. కాబట్టి, అంతా, వయస్సు అధికమైపోయి బలహీనమైన పోవుటచేత, కనుక, వయస్సులో చేసినట్లుగా మనం యిపుడు చేయలేము మీకు అర్థమైందా.

10. సహోదరుడు కాప్స్, తన తల ఎత్తుట నేను చూస్తున్నాను. ఇపుడు, అప్పటి ఆలోచనలు ఆలోచించుటకు మీరు చాలా చిన్నవారు. అర్థము చేసుకోలేనివారు కాబట్టి, నేను, సహోదరుడు నెవిల్ ఏస్థితిలో యున్నామో, అటువంటి స్థితి వచ్చువరకు వేచియుండుడి. తరువాత-మీరు-

మీరు అనేకమైన విషయాలు తలంచుగల్గుతారు, బలహీనపరచు వివిధము లైనవి ఆలోచిస్తారు.

11. సరే, ప్రభువులో గొప్ప సమయములను మేము అనుభవించాము. అద్భుతరీతిగా, ప్రభువు మమ్ములను ఆశీర్వదించాడు. మరి నేను ఎంతో కృతజ్ఞుడనై యుంటున్నాను. మరియు నేను తిరిగి వచ్చాను. తదుపరి ఆదివారం, ప్రభువు అంగీకరిస్తే, సహోదరుడు నెవిల్ ఏమి అనుకొనకపోయి నట్లైతే...నాకు యొక కూడిక కావాలని అనుకుంటున్నాను. కేవలం ఆదివారం, ఉదయం మరియు ఒకవేళ ఆదివారం రాత్రికి ఒక స్వస్థత కూడిక కావాలని అనుకుంటున్నాను.

నేను యిచ్చుట అది యిచ్చుట ప్రభువు చిత్తమైతే, ఆదివారము ఉదయమునకు నా యొద్ద ఒక ప్రాముఖ్యమైన వర్తమానమున్నది. నా యొక్క పాటము తప్ప మరొకటి కాదు...దానికి సందర్భ సారాంశము లేదు, నా పాటమును నేను యింకా తలంచనేలేదు. ఎందుకనగా నేను-నేను...ఏది లేకుండ-మీకు తెలుసు ప్రభువునొద్ద నుండి ఏలాటి ప్రత్యక్షత లేకుండా, అయితే అది నాదేయౌతుంది. నేను-నేను ఆదివారము యొకటి తెలియజేయా లనుకుంటున్నాను. ఈ విషయాల్లో కొద్దిగా అది ఒక విధంగా సహాయ పడునని నిరీక్షిస్తున్నాను.

12. ఇపుడు నేను పొలములోకి వెళ్ళవలసియుంటుంది. మరియు ప్రతియొక్క దినము ప్రతి యొక్కచోట నేనే భరించవలసియున్నది. ప్రయాణ వివరముల నమోదుపట్టి నుండి బిల్లీ నాకు చెప్తున్నాడనుకుంటాను. ఏదనగా నేనిక్కడ విడచిన తరువాత, ఏప్రియల్‌లో నేను యింటికి వచ్చుటకు నాకు రెండు మూడు రోజులున్నవని తిరిగి టూసన్ వెళ్ళి, తరువాత అక్కడ ఆగిపోవుట, మరి ఆ తరువాత, తిరిగి నేను విదేశాల నుండి ఈ వైపునకు వచ్చిన తరువాత తదుపరి నవంబరు, డిసెంబరు వరకు ఉంటాను.

13. ఇక క్రిస్మస్‌కు మూడు రోజులున్నవి. ఇంకా ఒక రోజు. అది అవును కదా? అది రెండు యౌతుంది. సోమవారము...మంగళవారము క్రిస్మస్ విశేషదినమునకు పూర్వపు సాయంత్రము కదా? మంగళవారం క్రిస్మస్ విశేషదినమునకు పూర్వపు సాయంత్రం. మనము దగ్గరకు

సమీపించుచున్న ఈ యొక్క ఘనమైన దినము చూచుట, మనకది భయభక్తితో కూడినది కాదా, అది సమీపించురీతిగా సమీపించుట అటువంటిది కాదా! "క్రిస్ క్రింగిల్" (శాంతాక్లాజ్)-యను పిలువబడు ఒక కల్పిత కథ ఆ యొక్క కుందేళ్ళు-అది ఆలోచించితే అది-యొక-యొక-యొక లెక్కచేయని ఎంతో దౌర్భాగ్యస్థితి యౌతుంది. క్రిస్మస్ అనగా ఏమిటో అను దాని యొక్క నిజమైన విలువను తీసివేసినంతటిగా యుంటుంది.

14. మనకు తెలియదు...మనకు-మనకు తెలియదు, మరియు నేను ఖచ్చితంగా నమ్మను...నేనిప్పుడే వస్తున్నాను, నా భార్య అక్కడ వెనుక కూర్చొనియున్నది, నేను...రహదారి పైనుంచి వస్తూ, ఒక ఖగోళ శాస్త్రజ్ఞుని మాటలు వింటున్నాను. చాలా సంవత్సరాల క్రితము, నేను ఇండియానాలో ఒక వేట సంరక్షకునిగా యుంటున్నప్పుడు ఒక ఖగోళశాస్త్రజ్ఞుడు చెప్పిన వాటిని జ్ఞప్తి చేసినవి. వారది నాతో చెప్పినపుడు...ఆ నక్షత్రాలు ఏకముగా ఏలాగు వచ్చినవి, ఆ మొదటి ఖగోళశాస్త్రవేత్త చేసినది మరియు రూపము దాల్చినది, జరిగే ప్రతియొక్క దానికి అది ప్రకృతికి సంబంధమై యుండునని వారేమి చెప్పినది, ఎనిమిది వందల సంవత్సరములు లేక అలాటిదే, ఈ రాత్రి దానినే అతడు చెప్పాడని నేను నమ్ముతాను. మరియు దానికదే అది క్రొత్తరూపమిచ్చును. దేనికనగా సార్గెస్ మరియు బృహస్పతి, నేను మరచి పోయాను...అంగారకుడు, కాదు, నేను...అది తప్పు. భూమి యొక్క రేఖలోని వాటి మండలమును అది దాటుచున్నప్పుడు కొన్ని నక్షత్రాలు వాటి వేగము ఏలాగున అధికము చేయునది (మొదలుగునవి) అది వాస్తవముగా యొక ప్రకృతి సంబంధమైన విషయమేనని ఈ ఖగోళశాస్త్రవేత్త ఈ రాత్రి చెప్పుటకు ప్రయత్నిస్తున్నాడు. నేను-నేను కాదు-నేను దానిని అంగీకరించను. అది దేవుడు చేసినదని, అది అతీతమైనదని నేను నమ్ముతున్నాను. ఆయన... దేవునికి అవి అతీతమైన సంగతులు, ఆయనే అతీమైనవాడు.

15. మరియు-మరియు ఇపుడు యిది ఏప్రిల్‌ను తిరిగి చూపుతున్నదని నేను క్రిందకు చూచి నమ్ముతున్నాను. నేను...అంతకాలము నేను బ్రతుకుట ప్రభువు చిత్తమైతే, నేను ఏభై-అయిదు సంవత్సరముల వాడనౌతాను. ఔను. మరియు నేను-నాకు తెలుసు...అయితే నా జీవితం వెనుకను నేను చూస్తు

న్నప్పుడు, అదెక్కడ జరిగినదాయని నేను ఆశ్చర్యపడుతాను. ఆ ప్రథమ క్రిస్మస్‌లలో, మన మేజోళ్ళు, మేము తొడుక్కొనినపుడు, అమ్మలేచి...బహుశా మనము ఒక నారింజకాయను మరియు రెండు లేక మూడు చిన్న కలకండ ముక్కలు తెచ్చుకొనేవారము. అదే మనకొక ఘనమైన క్రిస్మస్. అయితే మీకు తెలుసా? పిల్లలు వారు–ఆ బహుమతులకై వారు ఎదురు చూచెడివారు. మనము– అది మనం తెలుసుకున్నాము. ఆ క్రిస్మస్ ప్రాముఖ్యముగా...పిల్లల కొరకేయని తెలుసుకొనియున్నాము. ఈ దినమున దానికొరకు వారు–వారు ఎదురుచూస్తున్నారు. అది, అది పిల్లలవైపు మరల్చబడినది. అయితే, నిజముగా అది పెద్దలకు, నిజముగా క్రిస్మస్ అనగా ఏదో అది వారి పిల్లలకు వారు బోధింపవలసియున్నది.

16. డిసెంబరు ఇరువది యైదవ దినమున క్రీస్తు జన్మించి యున్నాడని, అది నేను సంపూర్తిగా నమ్మను. ఎందుకనగా యూదయలో ఇప్పుడు యిక్కడున్న దానికంటే అదెంతో ఎక్కువగా చలి యుంటుంది. అవునా? ఏవిధముగా గొర్రెలకాపరులు, రాత్రివేళ అక్కడ తమ మందలను మేపుకొంటారు? మరియు పన్ను చెల్లించుట, యితరమైన వాటికి, మరియు అంతదూరం ఎలా రాగలుగుతుంది? అనగా అక్కడ యూదయలోని బెత్లెహేము నుండి. లేక యెరూషలేముకు...పన్ను చెల్లించుటకు రాగలదు? నేను–నేను–అది–నమ్మలేకున్నాను. వచ్చుట, ఆమె నజరేతునకు వచ్చుట యని నేను నమ్ముతున్నాను. కాబట్టి–అదేలాగు సాధ్యపడుతుంది. అది అలాగున–జరిగియుండదు. అయితే క్రీస్తు వసంత రుతువులో జన్మించి యుండునని నేను నమ్ముతున్నాను. ఎందుకనగా అన్నిటిలో కూడా ఆయన గొర్రెపిల్లయై యున్నాడు. అవునా? గమనించుడి ఆయన ఒక ధాన్యపు కొట్టములో జన్మించాడు, యింటిలో కాదు.

17. (మిగతావారు) వారు శిలువ నొద్దకు ఆయనను తీసుకొని వెళ్ళినపుడు మనము ఎరిగినంతవరకు, ఆయన వారిని నడిపించెనని అతడు చెప్పలేదు. అయితే వారు ఆయనను నడిపించిరి అని చెప్పబడినది. ఒక గొర్రెపిల్లగాని, ఒక గొర్రెగాని, పశువధశాల యొద్దకు నడిపించబడవలసి యున్నదని మీకు తెలుసా? అది–అది పశువధశాల యొద్దకు వెళ్ళదు.

నీవు-నీవు అక్కడకు దానిని నడిపించవలసియున్నది. సహజంగా మేక గొర్రెను నడిపిస్తుంది. వధచేయు దొడ్లలో, వారికొక మేక యుంటుంది. దారిలోకి వచ్చువరకు ఈ దారిలోనే మేక నడుస్తుంది. ఆ తరువాత మేక ఎగిరి దూకి వెళ్ళిపోతుంది. అయితే ఒక సమయానికి వచ్చునప్పటికి వారు మేకను చంపుతారు. (అది) నిజంగా తన్నుకుంటు గజిబిజి చేస్తుంది. అయితే-అయితే అది ఒక-గొర్రె ఏవిధముగా నడిపించబడవలసియున్నది అను విషయం అది. ఆయన వధశాలకు నడిపించబడెను. వారాయనను నడిపించిరి. ఆయన గొర్రెపిల్లయై యుండెను. అన్నిటిలో అది ప్రకృతి రీత్యా యుండునని నేను నమ్ముతున్నాను. మరియు గొర్రెపిల్లలు మార్చి, ఏప్రియల్ మాసములో జన్మించును. అక్కడ యొక చోట మే మాసమునకు ముందుగానే జన్మించును. అది ఎందులోనైనా మార్చి ముందుగాని మరియు మే తరువాత కాదని నేననుకొనుటలేదు. అక్కడ ఏదో యొక సమయంలో జన్మించును.

18. నిఖాయ సభలో, సంఘము, క్రైస్తవ్యము రోమనిజంతో రోమా నమ్మకంతో వివాహమాడినది. వారు అంగీకరించినపుడు...రోమా దేశము క్రైస్తవ్యమునకు అంగీకరించి క్రైస్తవ్యము సార్వత్రిక మతము అని వారు నామకరణము చేయునదిగా తయారు చేశారు. సార్వత్రిక మతమును వారు తయారుచేశారు. సార్వత్రిక మతమును వారు తయారుచేసి, విగ్రహములను వారు పూజించారు. మరియు వారికి ఒక సూర్యదేవుడుండెను.

19. ఇప్పుడే, నుండి- డిసెంబరునెల ఇరువై యొకటి నుండి ఇరువై యైదు వరకు, సూర్యుడు అది కదిలివెళుతూ, దాని యొక్క అదే రేఖపైన నిలబడును. మీరు పిలచునటువంటి అదేంటి?- అది నాకు తెలుసు అని అనుకుంటున్నాను, గానీ అది నేను ఆలోచించలేకున్నాను. అప్పుడు సూర్యుడు అది...అది-చాలా సమయం తీసుకుంటుంది మరియు చాలా సమయం పోగొట్టుకొంటుంది. అది యిరువై ఒకటి వరకు. డిశంబరు ఇరువైయొకటి నుండి ఇరువైయైదు మధ్యలో అలాగుంటుంది. ఓ! దానిని వారు ఏమని పిలుస్తారో నేను మరచాను. ఏంటి? (సభలో ఒకరు "గ్రహణము" అని చెప్పిరి-సంపా.) కాదు! అది దాటిపోతున్నపుడు గ్రహణము, సూర్యుడు, చంద్రుడు కలసి కదలివెళ్ళుట. అక్కడ అది యొకటైయున్నది. ఓ, నేను-

నేను-నేను చెప్పగలను అయితే యిపుడు కాదు. అయినను, అది సూర్యుడు స్థంభించిపోవుట, రోమీయుల ద్వారా అది (వారి సర్కస్ జరుగున్నప్పుడు) సూర్య-దేవుని జన్మదినమని పిలువబడుతుంది. దానిని వారు డిశంబరు ఇరువైయొకటి నుండి ఇరువైయైదు వరకు పండుగగా ఆచరిస్తారు.

20. కాబట్టి, అప్పుడు ఇది మార్పుచెందిన దానిని బట్టి, రోములోని... వారి యొక్క పద్ధతిలో క్రైస్తవ్యము అంగీకరించబడెను. అటు తరువాత, వారన్నారు, "అదే పండుగను మేము చేస్తాము, దేవుడు కుమారుడు పుట్టిన రోజును మేమూ ఆచరిస్తాము" అని అన్నారు. చూశారా? సూర్య-దేవుడగు, బృహస్పతి జన్మదినము, దేవుని కుమారుని యొక్క జన్మదినము డిశంబరు ఇరవై-ఐదున, (అని వారు పిలిచారు తె॥త॥దారుడు) ఆ తరువాత మరియు...

21. అయితే, అదేలాటి వ్యత్యాసాన్ని కల్గిస్తుంది? చూడూ, నేటి దినాన మనము...చివరి కది యైనట్లయితే, అది జూలై లేక ఆగష్టులలో వారు చేసినట్లయితే, లేదా ఎప్పుడైనప్పటికి, "మనలో మనము కల్గియున్న నిరీక్షణను దేవుడు మనకిచ్చాడు" అను జ్ఞాపిక యొక్క పవిత్రతగానే అది యింకా యుంటుంది.

22. "సరే, మిగతా మిగిలిన వారందరు శాంతా క్లాజ్ యింకా వారేది ఆశిస్తారో అదే చేస్తారు. మనము కూడా అదే ఎందుకు చేయకూడదు". లేదండి. లేదు ఇది మనకు అన్యుల పండుగకాదు. ఇది యొక పవిత్ర గడియ. క్రిస్మస్ లేకపోయినట్లయితే, పునరుద్ధానమే యుండెడిదికాదు. క్రిస్మస్ లేకపోయినట్లయితే ప్రేమ యనునది యుండునదికాదు. సమాధానము యుండెడిదికాదు. క్రిస్మస్ లేనట్లయితే ఒక విశ్వాసికి మరొకటి యనునది యుండెడిది కాదు.

23. "సరే ప్రపంచలోని మిగతావారు, వారు ఆవిధంగా..." అని నీవు చెప్తావు. సరే. మబ్బులు కమ్మిన నల్లని మేఘాల యొక్క పాయలైన మెరుపు కాంతులు చూడు! అవి, చీకటిసమయంలో ఒక వెలుగుయుంటు న్నదని చూపుతుంది. చీకటి సమయంలో ఒక వెలుతురు యుండునని ఈ రాత్రి ఈ దీపములు ఋజువుచేస్తున్నవి. దీపము దాని యొక్క మిక్కుటమైన

కాంతిని ఎప్పుడు చూపుతుంది? చీకటి సమయంలో. పగటిపూటలో ఈ దీపమును త్రిప్పు. సూర్యుడు ప్రకాశిస్తునే యుంటాడు. అవి అక్కడ యున్నవని నీవు గ్రహించుట కష్టమౌతుంది. అయితే ఒక చిన్న ప్రమిద చీకటి సమయంలో నిజమైన కాంతిగా ప్రకాశించును. ప్రతి యొక్క క్రైస్తవుడు, అతనిలో యుండిన దేవుని కుమారుడైన యేసుక్రీస్తు యొక్క నిరీక్షణ సాక్ష్యమును యివ్వవలసియున్న చీకటి యిప్పుడు యుండియున్నది. అది గతంలో ఎక్కడో పుట్టినటువంటి కిన్సీ క్రింగల్ కాదు. మీకు తెలుసా? ఒక విధమైన చెట్టును వెలిగించి ఒక రాత్రి అడవిలో గుండా వెళ్ళిపోవుట, అది యొక కట్టుకథ. దానికెలాంటి ఆధారంలేదు. అయితే, రాబోతున్న మెస్సీయ్యా యొక్క వాగ్దాన దేవుని వాక్యమును స్థిరముగా మనం నమ్ముచున్నాము. ఆయన క్రిస్మస్ రోజు పుట్టియుండెను. ఇరువై...షుమారు రెండు వేల సంవత్సరములకు సమీపమని, మనం నమ్ముతున్నాము.

24. కాబట్టి, మరొక ప్రత్యేకమైన విధముగా, ఈ రాత్రి కొద్దిగా మనం మాట్లాడబోవుచున్నాము. మీ సంఘకాపరి ముందుగానే మాట్లాడియుందురని నేననుకుంటున్నాను. బహుశా తిరిగి బుధవారం మాట్లాడుతాడు. ఎందుకనగా నేను-నేను ఈ వేదిక స్థలం ఈ రాత్రి నాకిచ్చుటకై ఒక పాఠ్యాంశాన్ని లేక ఒక దానిని అతడు విడచి పెట్టియుండునని నాకు తెలుసు. దానిని అతడు తీసుకురావాలని, అతడు మాట్లాడునది నేను వినాలని కోరుకుంటున్నాను.

అయితే ఇపుడది మనం చేయకముందు, ప్రార్ధన కొరకై మనం తలలు వంచుకుందాము.

25. పరలోకపు తండ్రీ, ఇక్కడ లేఖనములోని పలువిధములైన విషయాలను గూర్చి ఈ గంభీరమైన పవిత్రమైన సమయములో మేము ఆలోచించుచుండగా, వెనుకనున్న పాతనిబంధనలో మేము ఎక్కడకు వెళ్ళినప్పటికి దేవుడు ఆయన కుమారుని పంపును అనునటువంటి దినము గూర్చి మాట్లాడుచున్నది. గత కాలమందలి అక్కడ ప్రవక్తలు, వారి యొద్దకు వచ్చిన దేవుని యొక్క వాక్య ప్రవచనపు కాలమును వారెలాగుపంచుకొనిరో గదా! వారి యొక్క దినములో వారు ప్రవచించి, జరుగనైయున్న సంగతులను

గూర్చి వారు తెలియజెప్పిరి. మరి దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కనుక ఆయన అద్వితీయ కుమారుని అనుగ్రహించెననునది అక్కడ బెత్లెహేములో ఆ రాత్రి అది అంతా జరుగుట మేము చూచితిమి. ఇందుకొరకై మేము ధన్యవాదాలు నీకు చెల్లించుకుంటున్నాము.

26. ప్రభువా, ఈ రాత్రిలో నీ వాక్యమును గూర్చి యిక్కడ మాట్లాడుటకు మేము నిశ్చయించుకున్నాము. అదెంతో పవిత్రమైనది ప్రభువా! ఆ కారణము చేతనే ప్రప్రథమంగా నీతో మాట్లాడుటకు ఆశపడుచున్నాము. నీ వాక్యము నిమిత్తము నీవు మా గ్రహింపును తెరువమని మేము అడుగుచున్నాము. యేసు నామములో మేమది అడుగుచున్నాము. ఆమేన్.

27. క్రమపథమైన క్రిస్మస్ కథ కొరకు, కొద్దిగా లేఖనాన్ని యిక్కడ చదవాలని ఆశిస్తున్నాను. లేఖనము–మత్తయి, 2వ అధ్యాయంలో కనుగొనబడుతుంది. దానిని మీరు త్రిప్పునపుడు, మరియు యోహాను 3:16 కూడా.

28. క్రితం రాత్రి ఫీనిక్స్‌లో…ఇక్కడ టేపు వారు యున్నట్లయితే, టేపులు వినుటకై మీరు దానిని వినాలని కోరుచున్నాను. ఎందుకని యేసు బెత్లెహేమునకే రావలసియుండెను? ఎందుకు ఆయన అది చేయవలసియుండెను? అక్కడ దావీదును గూర్చిన ఆ సూచనలు, అక్కడే పెట్టి, మరియు పర్వతముపై నుండి కనిపెట్టుట, మరియు ఫిలిష్తీయులు సైన్యము చుట్టుముట్టుటనూ చూచుట. ఆ బెత్లెహేమును చూస్తున్నపుడు, దాని అర్థమేదో ఈ దినమును ఖచ్చితంగా దానితో పోల్చుచున్నాను.

29. క్రీస్తే మనయొక్క బెత్లెహేమైయున్నాడు. దేవుని మూలముగా పుట్టిన ప్రతి యొక్కరు బెత్లెహేములోనే జన్మించారని అది నేను ఋజువు చేయగలను. ఎందుకనగా క్రీస్తే బెత్లెహేము. అదే ఆయనైయున్నాడు. జీవపు రొట్టె మరియు బెత్, B-e-t-h అనగా అర్థం "యిల్లు" అని అర్థం E-l అర్థం "దేవుడు", మరియు hem అనగా అర్థం "రొట్టె". 'దేవుని రొట్టెల యిల్లు". యేసుక్రీస్తు "దేవుని రొట్టెల యిల్లు" "నిత్యజీవపు రొట్టె". క్రీస్తులోకి జన్మించిన ప్రతి మనుష్యుడు, మీరు బెత్లెహేములోనే జనించారు. "దేవుని యొక్క రొట్టెల యిల్లు"! అందులోనున్న ప్రజలను కాపాడుకొనుటకు ఈ సంఘముల భాగస్వాములు (నానా జాతిసమితి) ఫిలిష్తీయులవలె ఎలా ముట్టడించారో

కదా!.

30. ఆ శూరులైన మనుష్యులు, దావీదు అభిషేకించబడిన వాడైయుండి, ఒక దినాన రాజుగా రాబోతున్నాడు అని ఎరిగి యుండి యుందురు... అప్పుడతడు ఎంతో ప్రజా పలుకుబడి లేనివాడు. ఎందుకనగా తన ప్రజలలో నుండి పారిపోయినవాడు. అయితే ఒక దినమున తన పిలుపువచ్చును. అతనితో యున్నవారు శూరులైన వారున్నారు. జ్ఞాపకముంచుకో! వారు అన్యులు. ముఖ్యముగా వారిలో అనేకులు అన్యులైయుండిరి. ఈ దినానికది ఒక అందమైన పోలిక. ఒకడు ఎంతో శూరుడు (సాహసవంతుడు). ఈటెతో-దేనితో, ఈటెతో ఒకదినమున తాను ఒక్కడే ఎనిమిదివందలమందిని అతడు చంపాడు. మరియొకడు కాయధాన్యపు పొలములోనుండి ఒక గుంపు సైన్యము మీదికి వచ్చినది. వారందరు పారిపోయారు. అతడక్కడ నిలబడి తన చేతులు తిమ్మిరెక్కు వరకు మనుష్యులను చంపాడు. మరియు ఇంకొకడు గుంటలోకి దూకి మంచుపడుతున్న దినమున తన ఒక్క హస్తముతో సింహమును చంపాడు. ఒక ఫిలిష్తీ...లేక ఒక ఐగుప్తీయుడు ఒక ఈటె పట్టుకుని తనపైకి రాగా, ఒక కర్రను యితడు తీసికొని అతని యొక్క చేతిలో నుండి ఈటెను పడగొట్టి ఈటెను తీసుకొని ఐగుప్తీయుని చంపాడు. మరియు మూడువందల మంది యోధులను చంపాడు.

31. సాహసవంతులైన వారిని దయచేయుము! “మరొక్కసారి, నేను ఆ బావిలోని నీరు త్రాగగల్గినట్లయితే” అని దావీదు కేకలు వేస్తున్నాడు. (పశువులదొడ్డిలో నుండి ఉదయమున తాను వెళ్ళిన తరువాత తాను తన గొర్రెలకు దాహమైనపుడు వాటికి నీళ్ళు పెట్టునది అది). ఈ మనుష్యులు, తన ఖడ్గములు లాగి పదిహేను మైళ్ళ వరకున్న ప్రజలతో పోరాడి, తిరిగి ఈ నీళ్ళుతెచ్చారు.

32. “అవి నేను త్రాగకుండ దూరంగా యుండునుగాక”, అని దావీదు అన్నాడు. అతడు వాటిని యెహోవాకు ప్రాణార్పణముగా నేలపై పారబోసాడు. ఈ యోహాను 3:16కు, ఈ రాత్రి అదెంతటి రమ్యమైన పోలిక!.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను...కాగా ఆయనను అనుగ్రహించెను...

33. క్రీస్తు ఏమిచేశాడు? నిరంతరము జీవించుటకు ఆయన కల్గి యున్నటువంటి ఆయన ప్రాణమును, ఆయన నరములలో నుండి నేలపై పారబోసెను, ఆయన ప్రకృతి ప్రాణమును మన నిమిత్తమై పాపపరిహారార్ధ బలిగా అర్పించెను. ఈరోజు గౌరవ హోదాలు గలవారు, గొప్పవారు యగు అన్యులైనవారు, క్రీస్తుకొరకు (మన దావీదు కొరకు) స్వచ్ఛమైన పానీయము ను తెచ్చుటకు అక్కడ నిలబడి వారి మార్గములు ఛేదించుకొనుచు ఎలాగు వచ్చుచున్నారో, ఆయన ఈనాడు ప్రజా పలుకుబడి లేనివాడుగా యున్నాడు. అయితే మన యొక్క దావీదు ఆయన బలముతో రాబోతున్నాడని మనకు తెలుసు. ఆ విధముగా ఆయన ప్రతి దేశమును తన పాదముల క్రింద త్రొక్కబోతున్నాడని, ఇనుప దండముతో ఏలనైయున్నాడని మనకు తెలుసు. నిజమైన సాహస వీరులు దేవుని యొక్క వాక్యముతో నిలబడి, నిర్భయులై ప్రక్కప్రక్కలకు చెక్కుతూ యున్నారు. ఎందుకనగా ఆయన బలముతో రాబోతున్నాడని మనకు తెలుసు.

34. యోహాను 3:16 తరువాత యిపుడు మనము చదువుదాము. పరిశుద్ధ మత్తయిలోని జ్ఞానుల యొక్క సందర్శనమును మనము చదువుదాం, 2వ అధ్యాయం

రాజైన హేరోదు దినములయందు యూదయ దేశపు బెత్లెహేములో యేసుపుట్టిన పిమ్మట ఇదిగో తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి

యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి.

హేరోదురాజు ఈ సంగతి విన్నప్పుడు అతడును అతనితో కూడ యెరూషలేము వారందరును కలవరపడిరి.

కాబట్టి రాజు ప్రధానయాజకులను ప్రజలలో నుండు శాస్త్రులను అందరిని సమకూర్చి-క్రీస్తు ఎక్కడ పుట్టునని వారినడిగెను.

అందుకు వారు-యూదయ బేత్లెహేములోనే, ఏలయనగా
యూదయదేశపు బేత్లెహేమా
నీవు యూదా ప్రధానులలో
ఎంతమాత్రమును అల్పమైనదానవు కావు,
ఇశ్రాయులను నా ప్రజలను పరిపాలించు అధిపతి
నీలో నుండి వచ్చును

అని ప్రవక్త ద్వారా వ్రాయబడియున్నదనిరి. అంతట హేరోదు ఆ జ్ఞానులను రహస్యముగా పిలిపించి, ఆ నక్షత్రము కనబడిన కాలము వారిచేత పరిష్కారముగా తెలిసికొని- మీరు వెళ్ళి ఆ శిశువు విషయమై జాగ్రత్తగా విచారించి తెలిసికొనగానే, నేనును వచ్చి, ఆయనను పూజించునట్లు నాకు వర్తమానము తెండని చెప్పి వారిని బేత్లెహేమునకు పంపెను. వారు రాజు మాట విని బయలుదేరిపోవుచుండగా, ఇదిగో తూర్పు దేశమున వారు చూచిన నక్షత్రము ఆ శిశువు ఉండిన చోటికి మీదుగా వచ్చి నిలుచువరకు వారికి ముందుగా నడిచెను. వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి. తరువాత హేరోదునొద్దకు వెళ్ళవద్దని స్వప్నమందు దేవునిచేత బోధింపబడినవారై వారు మరియొక మార్గమున తమ దేశమునకు తిరిగి వెళ్లిరి.

35. దేవుడు ఆ విధముగా ఒక చిన్న మార్గమున, ఎంతో వింతైన విషయం...దేవుడు ప్రజలతో కలల ద్వారా మాట్లాడును. నేనది నమ్ము తున్నాను. అయితే, దేవుడు ఈ విషయంలో చేయుట రెండవ శ్రేణికి చెందినది.

36. ఒక కల... ఒక కల, అది సరిగా అనువదింపబడితే, అది ఒక దర్శనం ఏలాగో అలాగుయౌతుంది. అది యొక కలయైయుండి అనువదింప బడితే. పూర్వకాలము నుండి పాతనిబంధనలో నుండి, యుగయుగములలో నుండి దేవుడు దానిని వినియోగించుచుండెను. తిరిగి కడవరి దినములలో వినియోగించునని వాగ్ధానములు చేసెను. ప్రజలు కడుపు నిండా తిని-

యింకా ఏవేవో చేసి భయంకరమైన కలలు కంటారు. అది కాదు-అవి వాస్తవమైనవి కావు. ఆత్మసంబంధమైన కలలు. నీవు అది చదివినపుడు-అది స్పందించదు. అందులో కొన్ని వాస్తవమైనవిగా అనిపించవచ్చును, అయినప్పటికి నిజమైనవికావు. అవి ఐహికమైనవి. ఇక్కడ మందిరములో దేవుడు ప్రజలకు కలలు యిస్తాడని మనకు తెలుసు. అవి అర్థం చెప్పబడినవి. అవి జరిగినవి. మరియు అవి నిజమైనవి. అయితే అది చేయుటలో అవి రెండవశ్రేణికి సంబంధించినది. అవునా?

37. అప్పుడు అవి జరిగియుండెననుటకు కారణమేదనగా, అప్పుడు అక్కడ ఆ సమయములో ప్రవక్త లేదు కనుక. అవునా! యోసేపు-మరియు దానియేలు మరియు పాతకాలపు ఆ ప్రవక్తలవలె కలకు అర్థం చెప్పుటకు ప్రవక్తలేదు. నాలుగువందల సంవత్సరాల వరకు వారికి అక్కడ ప్రవక్త లేదు. దేవుడు కలను వినియోగించెను...తన స్వంత బిడ్డ యొక్క క్షేమము కొరకై, దేవుడు కలలను వినియోగించాడు. ఆయన చేశాడు.

38. "యోసేపు నీతిమంతుడైయుండి, ఆమెను బహిరంగ ప్రదర్శనగా చూపుటకు యిష్టపడక, ఆమెను రహస్యముగా విడనాడుటకు అతడు ఉద్దేశించగా, ఆయన అతనితో చెప్పెను. గాబ్రియేలు తనను దర్శించి, అతడేమి చెప్పినది అతనికి ఆమె చెప్పియుండెననుటకు సందేహము లేదు. అయితే ఆమె తల్లియైయుండుట అతడు చూచినపుడు-అది బహు అసాధారణమైనది. అది యొక...అది యొక వ్యత్యాసకరమైన విషయమైయుండెను. తెలుసా! అదే సంగతి ఈ రోజు కూడా. అవునా! దేవుడు అసాధారణమైన సంగతులు చేయును. అదెంతవరకనగా, చివరకు నీతిమంతుడే అది అర్థం చేసికోలేకపోయాడు.

39. యోసేపు దానిని అర్థం చేసికోలేక పోయాడు. అదెంతో అసాధారణమైనది. అతడు మంచివాడు. అతనిలో ఏ తప్పులేదు. అతడు మంచివాడు, నీతిమంతుడు అయితే అది అసాధారణమైన సంగతి చూశారా! యోసేపు, సుమారు నలభై లేక నలభై ఐదు సంవత్సరములు వయస్సుగల వాడు. మరియు అతడు ప్రధానం చేయబడినపుడు ఆ వయస్సుగలవాడని వారు చెప్తారు. అయితే ఇక్కడ ఎన్నడు జరుగని యొకటి జరుగుట మనం

చూస్తున్నాము. ఈ పురుషునికి ప్రధానము చేయబడిన ఒక స్త్రీ, అయినప్పటికి తల్లియైపోయినదిగా చూస్తున్నాము! ఆమెను యోసెపు విడనాడ ఉద్దేశించుట అదెంతో అసాధారణమైనది. మరియ అలాంటి క్లిష్ట ఘడియలో దేవుడు ఆయన దూతను పంపాడు. అతడు అతనికి కలలో కనబడి "నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించినది". అని చెప్పాడు.

40. అతడు అక్కడనుండి లేచినపుడు, ఎంతటి నూతన జన్మతో కూడిన విశ్వాసమును యోసేపు కల్గియుండవలసినదో కదా! చూశారా! కల, ఎటువంటి సూచనలతో లేదు. ఏలాంటి భావార్థాలు అతనికి లేవు. "నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడవద్దు. ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది". అది అలాగె, నేరుగా వచ్చినది. అర్థం చెప్పుటకు ఏ ప్రవక్త అచ్చటలేదు. కాబట్టి అది నేరుగా అలాగే రావలసియున్నది. నేరుగా ఆవిధముగానే వచ్చినది. దేవుడు...దేవుని యొద్దనుండి యోసేపునకు వచ్చెను. అప్పుడు...దేవుడు దానిని రెండవదానిగా తీసికున్నాడు.

41. మన యొక్క పాటమును మనం తాకకముందు, ఇక్కడ అదేమని బోధిస్తుంది? అదేమని బోధించినదో యిక్కడున్నది. మనము దానిని ఆయనకు– సమర్పణ చేసికున్నట్లైతే, మన యొక్క ఉనికిలోని ప్రతి యొక్క భాగమును దేవుడు వాడుకొనును. ఆయన మన యొక్క మనస్సును వాడుకొనును– మన కలలు, మన స్పృహలేని మనస్సాక్షిని, మన యొక్క మనస్సాక్షిని, మన నాలుకను, మన పాటలను, మన కళ్ళను, మన... మనకుగల ప్రతి దానిని, అది దేవునికి సమర్పణ చేసికున్నట్లయితే ఆయన వాడుకొనును. చూశారా! నీవు ఆయనకు అప్పజెప్పుకున్న ప్రతి దానిని ఆయన వాడుకొనును. ప్రతి యొక్క ద్వారమును మరియు నీలోని ప్రతి భాగమును వాడుకొనును. అదేదైనప్పటికి, అది పరిశుద్ధపరబడినట్లయితే ఆయన ఉద్ధేశ్యము కొరకు, పిలుపు కొరకు దానిని ఆయన వాడుకొనును.

42. ఇపుడు, ఈ రాత్రి మనము వరములను గూర్చి మాట్లాడుకో బోతున్నాము. వీలైనట్లయితే...దీనికి నేను నామకరణ చేయబోతున్నాను,

నేను వ్రాసుకున్నాను అక్కడ సహోదరుడు నెవిల్ యుండినపుడు దేవుని యొక్క వరములు ఎల్లప్పుడు కనుగొంటాయి... దేవుని యొక్క వరములు ఎల్లప్పుడు వాటి స్థానములను కనుగొంటాయి. అని నేను ఒకటి గుర్తు పెట్టుకొని వ్రాసికున్నాను. దేవుని వరములు ఎల్లవేళలలో తిరస్కరించబడును, అయితే అవి నిజముగా వాటి స్థానములను అవి కనుగొనును...

43. ఈ జ్ఞానులు తీసుకొనివచ్చిన...లేక ఆయన యొద్దకు తీసుకొని వచ్చిన బహుమతిని గమనించు. ఈరోజు మనకు మార్చుకొనే బహుమతు లున్నట్లు మనం కనుగొనుచున్నాము. ప్రతి యొక్కరు ఒక బహుమతిని తీసికొనవలసియున్నది, తరువాత వ్యక్తి తనకేమి యివ్వబోతున్నాడో దానిని లెక్కించి తద్వారా దానిని పోలికగా చేస్తూ ఒకటి అతనికి యివ్వగలందులకు ప్రయత్నించుట. సరే, అది కానట్లయితే క్రొత్త సంవత్సరమున దానిని సరిచేసి కోవాలని అతడు భావిస్తాడు. ప్రతి యొక్కరు అది ఏవిధముగా అంగీకృతమా యని అధ్యాయనం చేస్తారు. అధైర్యపడతాడు, నేలపై నడుస్తారు, వారు కోటీశ్వరులు. అవి బొత్తిగా తప్పయినప్పటికి వారెంతో దీనికి మరియు దానికి వెచ్చిస్తారు. అదే-అది-అది-అంతా కలసి...క్రిస్మస్...

44. ఇక్కడ : నీవు యివ్వగల్గిన ఒకే ఒక బహుమతి, అది నీకు నీవే యౌతుంది. నీకు నీవు దేవునికిచ్చుకో. ఎందుకనగా దేవుడు ఎప్పుడో ఆయన బహుమతిని నీకు యిచ్చియున్నాడు. దేవునికి నీవు యివ్వగల్గినది యొకటే యొకటి, అదేదనగా ఆయనకు నిన్ను నీవుగా యిచ్చుకొనుట.

45. బైబిల్ గ్రంథములోని నామములు, మరియు వాటిని చాలాసార్లు. మనం ఈ దినాన అవి గమనించము. మనము...పిల్లలను ఈ పేరుతో... నేను ఈ పేరును హేళనచేయుట మీరు తరచుగా గమనించియుందురు. లేక ప్రజలు వారి పిల్లలను “రిక్కీ” అని పిలుచుట మీరు గమనించియుందురు. రిక్కీ అనునది భయంకరమైన పేరు! చూశారా! అది ఒక...వారిని ఆవిధముగా నీవు పిలువకూడదు. రిక్కీ లేక-లేక దెర్విన్ లేక అలాటిది యొకటి... రిక్కీ అనగా “ఒక ఎలుక” అని అర్థం. అవును! కాబట్టి - నీవు వెళ్ళు... ఒక వ్యక్తిని నీవేమని పిలుస్తావో అదే అలాగే ముద్రపడిపోతుంది. నిన్న ఒక చిన్న స్త్రీ “రిక్కీ” అను పేరుగల ఒక మగబిడ్డను కల్గియున్నది.

అతని పేరు రిక్కీ, జేమ్స్ రిక్కీ, ఎందుకనగా అదెంతో (రిక్కీ) ప్రజాపలుకుబడిగల్గిపోయినది. అతన్ని వారు “రిక్కీ” అని పిలుస్తారు. “ఆ పేరు మార్చు”, అని నేను చెప్పాను.

46. చిన్న మనువడిని కల్గియున్నటువంటి, కొందరు యిక్కడ కుడిప్రక్కగా యుండుట నేను గమనించాను. అతని పేరు...ఒక మధురమైన ఒక చిన్న ముద్దుబిడ్డ మరి యింకొకటి రిక్కీ. అది అదేయైయున్నాడు. నీవు అతనిని గమనించు. అతని స్వభావము అలాగేయున్నది. అతడు అతని యొక్క తాత నానమ్మలతో లేక యింకొకరితో చెప్పాను. “ఆ బాలుని యొక్క పేరు మార్చుమని తల్లికి చెప్పు. ఆ పేరు మార్చు, అటు తరువాత బిడ్డకు ఏమి జరుగుతుందో చూడూ”. అని నేను చెప్పాను. చూశారా మీరు అది నమ్ముటకు యిష్టపడరు, అందుకై మనమెంతో కాలం అనుబవముయున్నదని మీరు అనుకుంటారు.

47. పేరులో ఒకటేదో లేనట్లయితే, అలాగైతే యాకోబు యాకోబుగా పిలువబడినంత కాలము, అనగా దాని అర్ధం “వెళ్ళగొట్టి స్థానం పుచ్చుకొను వాడు, మోసగాడు” అని అర్ధం. అది అదే అతడు. అతడు షుమారు అరవై సంవత్సరముల వాడైనప్పుడు అతడు. అయితే రాత్రంతా ప్రభువుతో పోరాడినపుడు ఆయన అతని పేరును యాకోబు నుండి-నుండి-నుండి ఇశ్రాయేలుగా మార్చాడు. “దేవుని యెదుట ఒక యువరాజు”. అదే అతడైయుండెను.

ఎందుకని అబ్రహాముగా పిలువబడెను...బిడ్డ జన్మించకముందు అబ్రాము గా పిలువబడవలసియుండెను? బిడ్డను కనకముందు శారాయి “శారా”గా ఎందుకు పిలువబడవలసియుండెను?.

పౌలు ఎందుకని... లేక పిలువబడెను... అతని పేరు సౌలు, అయితే అతడు యేసును కలసికొనిన తరువాత సౌలు నుండి “పౌలు”గా ఆయన అతనిని మర్చాడు.

సీమోను, సీమోను నుండి పేతురుగా మార్చబడెను. దాని అర్ధం “చిన్నరాయి” అని. మరియు-మరియు వారి పేర్లన్ని మార్చబడినవి. ఎందుకనగా నీవు ఏమని పిలువబడుచున్నావో అది యొకటైయుంటున్నది. నీవు ఒకటి పలికినపుడు చూడూ, అది మాట యొక్క గుర్తింపైయున్నది, -

అందులోనికి నేను వెళ్ళగోరుటలేదు, కారణం, రాబోతున్న ఆదివారం రాత్రికి అది వస్తుంది. అయితే ఇపుడు ఇవి ఎంతో నిజమని మనం చూద్దాం.

48. ఇపుడు, గమనించుడి! దేవుడు...ఆ ఎన్నికగల మనుష్యులు, జ్ఞానులు, పండితులైన వీరు, గొప్పవారు...తూర్పు నుండి వచ్చుట అనగా అది బబులోను, అనగా ఇండియా నుండి వచ్చుట, అది ఈ రాత్రి ఎంత వింతైన విషయం! వారు ఒక్కరాత్రిలో రానే రాలేదు, ఒక్కరాత్రిలో బయలుదేరి తరువాత రాత్రిలో చేరుకోలేదు. అక్కడకు వారు చేరునప్పటికి సుమారు రెండు సంవత్సరములైనది. పశుల తొట్టిలోనున్న ఒక పసిబిడ్డ యొద్దకు వారు రాలేదు. ఒక చిన్న బిడ్డయొద్దకు వారు వచ్చారు. రెండు సంవత్సరముల వయస్సుగల చిన్నబిడ్డలను హేరోదు చంపాడు. చూశారా! ఎరిగినట్లయితే ఉయ్యాలలో నున్న ఒక పసిబిడ్డ కాదు అది. అతడు చిన్న పిల్లలనందరిని చంపివేశాడు. అతడు చిన్న బిడ్డలను చంపాడు. రెండు సంవత్సరముల పైబడినవారిని, తద్వారా ఆయనను పట్టుకొనుటకై ఆలాగతడు చేశాడు. ఎందుకనగా, చాలామందిని, వారినందరిని అతడు చంపకూడదని తాను తెలుసుకొనుటకై, అతడు సమయమును అక్కడకు నిర్ణయించు కున్నాడు. అతడు...ఎందుచేతననగా వీరు అతనికి బానిసలకంటె తక్కువగా యున్నారు. అతడెలాగైనా...అతడెలాగైనా ఆయనను పట్టుకోవాలనుకున్నాడు. కనుక "బిడ్డలు, సుమారు రెండు సంవత్సరములవారై యుందురు. కాబట్టి, రెండు సంవత్సరముల కంటె తక్కువైనవారిని చంపవలెను" అని చెప్పాడు. చూశారా!.

"రామాలోఅంగలార్పును-ఏడ్పును మహారోదనయు వినబడెను. రాహేలు తన పిల్లల విషయమై ఏడ్చెను, వారు లేకపోయిరి" అని ప్రవక్త ఏమని చెప్పెనో అది నెరవేర్పు జరిగెను.

49. ఈ జ్ఞానులు, ఈ గొప్పవారు, వారు బబులోను నుండి వచ్చిరి, వారు ఆయన నక్షత్రమును చూచి, "తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రమును చూచి ఆయనను పూజింపవచ్చితిమి", అని చెప్పియుండుట మీరు గమనించారా! వారు తూర్పు నుండి వచ్చారు. పశ్చిమదిక్కునకు వెళ్ళుచున్న నక్షత్రమును వారు చూశారు. ఎందుకనగా ఇండియా పాలస్తీనాకు నైరుతి దిశగా ఉండును. వారు టైగ్రిస్ నదిగుండా మన్నెములు దాటి

బేత్లెహేములోనికి వచ్చి, శిశువును కనుగొన్నారు. జ్ఞాపకముంచుకో, యోసేపు యింక తదితరులు అక్కడ వదిలిపెట్టలేదు. నేరుగా వారు నజరేతుకు వెళ్ళిపోయి, అక్కడే బిడ్డను పెంచారు.

50. ఇక్కడ వారు బహూకరించుట చూచుచున్నాము... ఈ మనుష్యులు నక్షత్రాలను గూర్చి చదివినవారైన ఖగోళశాస్త్రజ్ఞులైయుండి, ఈ మర్మమైన ఆకాశకాంతులు అక్కడ పైన కనబడుట చూచి, అక్కడ యొకటి జరుగబోవుతున్నదని ఎరిగి జన్మించబోవు ఆయన ఆకాశమునకు భూమికి పరిపాలకుడనియు ఆయన మెస్సీయయనియు వారు తెలుసు కున్నారు. మానవునిలో అది నిలయమైయున్నదనియు, దైవత్వము అన్నివైపుల ఆవరించబడినదనియు, వారెరిగి వారు వచ్చారు. కారణం నీకు వారి యొక్క సాక్ష్యమును చూపించుటకు వచ్చారు...మీకు తెలుసా, మీకు తెలుసా. నీవేమి చెప్పినప్పటికి అనవసరం, నీ మాటల కంటె ఎక్కువగా నీ జీవితం పలుకుతుంది. ప్రజలు నీవు ఏమైయున్నావో వాటి వలన-నిన్ను తెలుసు కుంటారు.

51. వీరిని ఈ జ్ఞానులను గమనించు. ఆయనకు వారు తెచ్చిరి... ఆయనకు తెచ్చినటువంటి బహుమతులను గమనించు. ఈయన ఏమై యుండె నని వారు తలంచిరో అది గుర్తింపజేస్తుంది. ఆయనకు వారు బంగారము, బోళము, సాంబ్రాణిని తెచ్చారు. ఈ గురుతులేవో గమనించు. వాటిని గూర్చి యిపుడు నేను మీతో మాట్లాడ ఆశించుచున్నాను...ఈ గురుతుల అర్థం ఏమిటో నేను ఇక్కడ మీతో మాట్లాడుతాను. ప్రభువు చిత్తమైతే ఒక్క క్షణంలో యిక్కడ మనం చదువుకొనుటకు నేను కొన్ని లేఖనములను వ్రాసి కున్నాను.

ఇపుడు బంగారము మరియు సాంబ్రాణి మరియు బోళము

52. బైబిల్ గ్రంథములోని బంగారము...క్రీస్తుకు అది ఎంతగా సరిపోతుందో! ఎందుకనగా బంగారము దైవత్వమును గూర్చి మాట్లాడు చున్నది. బంగారం దైవత్వమైయున్నది. ఒక క్షణంలో మనం అక్కడకు వెళ్దాము. సాంబ్రాణి పరిచర్యను గూర్చి మాట్లాడుచున్నది. బోళము మరణమైయున్నది. దేవుడు, దైవత్వము, చనిపోవుటలో పరిచర్య అదే ఆయన యైయుండెను.

వారు ఆయన యొద్దకు తెచ్చినవి ఆయన ఏమైయుండెనని వారు తలంచిరో దానిని గుర్తిస్తుంది.

53. మనతో ఈ యొక్క దినమున అది చెప్తున్నాను. "మనం ఆయన యొద్దకు తెచ్చు వస్తువులు ఆయనను గూర్చి మన యొక్క ఆలోచనలేవో గుర్తింపజేస్తున్నవి". నా భావమేదో మీరు అర్థం చేసికున్నారు. అవునా! మీరైతే...దానిలోని ప్రతియొక్క మాటను మీ నిండైన హృదయంతో మీరు నమ్మినట్టైతే దానియెడల మీకున్నదంతా మీరు యిచ్చుట వలన మీరు గుర్తింపబడతారు. అవునా! ఆలయము మరి అటువంటి వాటితో, మంచి వారితో సహవాసంచేయు యొక స్థలమని అది మీరు నమ్మినట్లయితే మీరు యిచ్చునది అదే. (సభలోని కొందరితో లేక ఒకదానికొరకు స్నేహపూర్వకము గా గడుపు కొద్ది గంటలు). అయితే మీరు-మీరు నిండు హృదయంతో నమ్మినట్టైతే అలాటప్పుడు మీరు మీకు కల్గినదంతా మీరు దానికిస్తారు. అవునా మీరు నిజంగా వర్తమానమును నమ్ముతారని, అది సత్యమని మీరు నమ్ముతున్నారని అది మిమ్ములను గుర్తింపజేస్తుంది.

54. కనుక, "నేను యింత నమ్మను. అంత వరకు నేను నమ్ముతాను". అని అనేకమంది చెప్తారు. అది శిష్యులు...గడచినసారి అనుకుంటున్నాను. విశ్వాసులు, విశ్వాసులు అనుకునే విశ్వాసులు అవిశ్వాసులు అనుదానిపై నేను మాట్లాడాను. అదేకదా అది? నేను యిక్కడ నేనది మాట్లాడలేదా? అవును. ప్రతివ్యక్తి వారి యొక్క స్థితి. చూశారా! దానినెంతో తీసికొను స్థానానికి వస్తారు, మిగతాది తీసికొనరు. చూశారా!.

55. ఒక శిశువు యిక్కడ భూమిమీద జన్మించెను. భూమిమీద క్రీస్తు యాత్రకు ఈ బహుమతులు ఎంతగా సరిపోవుగోగదా! జ్ఞానుల ద్వారా తీసుకొని రాబడన ఈ బహుమతులు, దేవుని యొద్ద నుండి వచ్చిన ఆయన ఆజ్ఞకు మరియు భూమిపైన ఆయన యాత్రకు ఖచ్చితంగా సరిపోయినవి.

56. ఇపుడు మొదటి విషయం : దేవుడు. ఈయన దేవుడైయుండెను. యేసు మనుష్య రూపములో నున్న దేవుడు. "ఆయన దేవుడైయుండెను" అనునదే ఈనాడు ప్రజలకు మింగుడుబడుటలేదు. ఆయన...అదే ఆయనై

యుండెను. దేవుడు కంటె ఆయన తక్కువవాడు కాదు. శరీరరీతిగా ప్రత్యక్షమైన దేవుడు ఆయన. ఆయన యొక్క స్వంత సృష్టిలో సృష్టికర్త ఆయన. అది... ఆయన సృష్టిద్వారా, ఆయన సృష్టి కొరకు ఆయన సృష్టిలోనున్న సృష్టికర్త ఆయన. ఆయన సృష్టి ద్వారా, ఆయన యొక్క సృష్టికొరకు ఆయన ఆ సృష్టిలో ఆయన సృష్టికర్తయై యుండెను. గతకాలమందున్న అన్ని గాలులు సమస్తము దేవునిలో యుండెను. సమస్తము ఆయనలో యుండెను. మీరది చూచుటలేదా! దేవుని యొక్క సర్వసంపూర్ణత చూచుటలేదా! ఆయన దేవుడై యుండుటకై ఆయన సృష్టికర్తయై యుండెను. ఆయన భూమిమీద ఒక ఉనికియైయుండెను. (కాలము యొక్క ఉనికి) దాని అర్థం ఆయనకొక ఆరంభం యుండుటకై, తద్వారా ఆయన జీవించుటకు ఆయనకు ఆయనే ఒక శరీరమును సృజించుకొనెను. దేవుడు, ఆయనకు ఆయనే ఆయన కొరకు ఒక శరీరమును సృష్టించుకొనెను. గమనించారా! తద్వారా ఈ సృష్టి ద్వారా ఆయన పోగొట్టుకొనిన సృష్టిని ఆయన రక్షించుకొనుటకొరకు.

57. నరుడు నాశనము చేయదగినది ఏదీలేదు. ఏ ఒక్కటీలేదు. దేనినైనా నీవు నాశనము చేయుటకు నీవు చేయునది ఏదిలేదు. నీవు ఒక కాగితం ముక్కను తీసుకొని, దానిని కాల్చివేయగలవు, నీవు భవనమును కాల్చివేయగలవు, నీవు చెట్టును నరికిపడవేయగలవు. నీవు దానిని నాశనం చేయవు. నీవు...అక్కడయున్న వేడిమి, కాల్చిన ఆ అగ్ని, అది కేవలం రసాయనాలు మాత్రమే పేలిపోతున్నవి. ఆరంభంలో అవి ఏమైయుండినవో, దానిలోకి తిరిగివెళ్ళిపోవుచున్నవి. అవి నాశనమైపోవుట లేదు. నీవు యొక చెట్టు మొద్దు ముక్కను కాల్చినట్లయితే (లోకం చెప్తుంది...మనము, దేవుని వలె నిత్యత్వంలో జీవించితే, ఆ యొక్క చెట్టు మొద్దులో నున్న రసాయనాలు మరియు ఆ యొక్క అగ్ని మంటలు, తిరిగి వాటి యొక్క ఆరంభ స్థానము లోకి వెళ్ళిపోతాయి. మరియు వాటి యొక్క..అదేమైయుండి యుండెనో, అణువులు తదితరమైన మొక్కలు మొదలైనవి. మనం లక్షల లక్షల సంవత్స రములు యుంటామని లోకం చెప్తుంది). నేరుగా వెనుకకు వచ్చి అదేలాగు న్నదో ఆలాగుననే మరియొక వృక్షమౌతుంది.

58. దేనిని కూడా నీవు నిర్మూలము చేయలేవు. ఎందుకనగా అది దేవుని వలన పలుకబడిన మాటయైయున్నది. ఆమేన్! ఓ! అది నన్ను పులకరించునట్లుగా చేస్తుంది. చూశారా! దేవుడు ఏది చెప్పునో, అది నిరంతరము నిలచును. ఆమేన్! చూశారా! నీవు దానిని నిర్మూలనము చేయలేవు. మనం ఈ భూమియొక్క భాగమైయున్నాము. మనము సంపూర్తిగా ఎన్నడు నిర్మూలము కాము. లేదండి. పాపము (ప్రాణము) నిర్మూలమౌతుంది. మనమది గ్రహించాము. అయితే మనము జీవించుచున్న శరీరము నిర్మూలము కాదు. చూశారా!.

59. కాబట్టి దేవుడు తన కొరకై ఒక శరీరమును నిర్మించుకొనెను. ఆయన సృష్టికర్తయైయుండెను. ఈ సృష్టి ద్వారా ఆయన యొక్క సృష్టిలో తప్పిపోయినవారిని, రక్షించుకొనుటకై ఆయన తన స్వంత సృష్టిని సృష్టించెను. (వారెవరనగా నీవు మరియు నేను, కాలము యొక్క సృష్టియైయున్నాము).

60. ఆయన- ఆయన యొక్క వాక్యము ఖచ్చితంగా దానిని చూపించెను... ఆయన సృష్టికర్తకంటె తక్కువాడు కాదని ఆయన యొక్క పనులు ఋజువుచేసినవి. ఆయననొక రొట్టెముక్కను తీసుకొని దానిని విరచి, ఆ ఒక్క రొట్టెముక్కను అలాగుననే విరచుచూ, దానిని పదివేలమంది ప్రజలకు పోషణగా యిచ్చెను. మరియు ఏడుగంపల నిండ ముక్కలు మిగిల్చబడెను. అక్కడున్న ప్రతి యొక్కరు నిండుగా రొట్టెతో తృప్తిపరచబడిరి.

61. ఆయనొక చేప తీసికొని ముక్కలు చేసెను. మనమది గ్రహించితే, ఆరంభంలో ఆయనే చేపను చేసెను. ఆ రొట్టెను ఆరంభంలో ఆయనే చేసెను. అయితే ఆయన ఆ చేపను తీసికొని, ఆ చేపను ముక్కలు చేసెను. ఒక బ్రతికిన చేపయుండెను. తరువాత అది కాల్చబడి లేక-లేక వేయించబడెను. ఆయన ఎప్పుడైతే ముక్కలు చేయుచుండెనో అదేమైన్పటికి (కాల్చబడినను లేక వేయించబడినను) ఆయన ఎప్పుడైతే దానిని విరచెనో అది తిరిగి పెరిగిపోయింది. (ఏ నిమిషమందు ఆయన దానిని విరచెనో అప్పుడే) మరియొక్క కాల్చిన లేక వేయించిన చేపయైనది. అది ఆశ్చర్యం కాదా! అది ఆయన యెహోవాకంటే తక్కువవాడుకాదని చూపుతుంది. అనగా అది ఆయన స్వంత సృష్టిని తీసికున్న సృష్టికర్త ఆయనేనని, ఆయన

సృష్టి ద్వారా ఆయన ఎవరైనది అది చూపించుచున్నది. హల్లెలూయ! ఆయన ఏమైయున్నాడో అది అదేనని అది ఋజువుచేసినది. ఆయన దైవము. కాబట్టి, ఆయన జన్మలో అర్పించు అర్పణలో బంగారము ఆయనకు యుక్తమైనదిగానే యుండెను. ఆయన శరీరధారియైన దైవము.

62. నేను కొన్ని వదిలిపెడుతున్నాను...ఈ ప్రార్థన కూటములో క్రొత్తవారు మన మధ్య ఎవరు లేరనుకుంటాను. కాబట్టి...అయితే ఒకటి నేను చెప్తాను. యేసు, ఆయన ఇక్కడయుండినపుడు...? ఇది ఆలోచించుట కోసమే, మరి కాదు...బహుశా...లేక లోతుగా విచారించుటకు. గమనించు. ఇది ఆలోచించుటకొరకు, పరిశుద్ధ యోహాను 14:12లో “నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను. గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును. వాటికంటె మరియు గొప్పవియు అతడు చేయునని” యేసు చెప్పెను. అది మీరు గమనించితరా? గమనించుడి, ఆయన చేసినవాటికంటె గొప్పవి- విశ్వాసికి దేవుని కుమారుడు చేసిన వాగ్ధానమది. (ఈ కడవరి దినములలో) ఆయన చేసినవాటికంటె ఎక్కువ విశ్వాసిచేయును. పరిశుద్ధ యోహాను 14వ అధ్యాయం, 12వ వచనం నిజమేనా. యేసు అది చెప్పియున్నాడని నీవు నమ్ముతావా?.

63. యేసు రొట్టెను చేసినపుడు, గమనించు! ఆయన రొట్టె ముక్కను తీసికొని ముందుగనే రొట్టెయైయున్న దానినే (అట్టి) రొట్టెనే ఆయన చేసెను. ఆయన చేపను చేసినపుడు, మొదటిగా చేయబడిన చేపనే ఆయన తీసి కున్నాడు. దానిలో నుండి మరి యొక్క చేపను పెట్టాడు. అవునది నిజమేనా? ఆయన నీటిని తీసికున్నాడు. అందులో నుండి ద్రాక్షసరము చేశాడు. అవునది నిజమేనా? ఆయన నీటిని తీసికున్నాడు. అందులో నుండి ద్రాక్షరసము చేశాడు. అవునది నిజమేనా? అయితే మనమధ్యనే ఈ కడవరి దినములలో, అక్కడ ఏమి లేకుండనే ఆయన అక్కడ కార్యములను చేయుట మనము చూశాము. అవునది నిమేనా? ఎక్కడైతే ఉడుతలు లేవో, అక్కడ ఉడుత సృజించబడుట. అవును! ఓహో! ఆయన...దేవుడుగానే యున్నాడు. ఆయన అప్పుడు మరియు ఎల్లప్పుడు లేక నిరంతరం ఏవిధముగా యుండునో ఈ రోజూ అదే దైవత్వంలో ఆయన ఉన్నాడు. ఆయన యింకా దేవుడైయుండి

అది నమ్మమని "వీటి కంటె గొప్పవిము, మీరు...పట్టుకొనుటకు మరియు విరగగొట్టుటకు ఏది లేకుండగనే. అది మాట్లాడు. అది అలాగే జరుగును". అని హృదయాలతో నమ్మని సవాలుచేస్తున్నాడు.

64. ఇపుడు గమనించుము. ఆయన యొక్క...ఆయన గుర్తింపు చేయబడుటను మనం గమనిస్తున్నాము. ఆయన చేసిన కార్యములే, ఆయన దైవము అని గుర్తింపుజేయుచున్నవి. ఆయన ఆయనే యని చూపించు చున్నవి. ఎందుకనగా "నేను నా తండ్రి క్రియలు చేయనియెడల, నన్ను నమ్మవద్దు" అని ఆయన చెప్పాడు.

65. "నేను నా రక్షకుని క్రియలు చేయనియెడల నన్ను నమ్మవద్దు" అని క్రైస్తవుడు ఈనాడు చెప్పవద్దా? గమనిస్తున్నారా?.

66. "తండ్రి నన్ను పంపినరీతిగా, నేను మిమ్ము పంపుచున్నాను". మరియు మీరు క్రియలు చేసిన యెడల, ఆయనను పంపిన తండ్రి యొక్క సృష్టికార్యములు మీరు చేసిన యెడల, అలాగైతే అప్పుడవి సృష్టి...మనలను పంపిన క్రీస్తు (సృష్టికర్త) సృష్టికర్త, సృష్టికర్తయగు క్రీస్తు క్రియలను చేయును. అవునా? "తండ్రి నన్ను పంపినట్లుగా నేను మిమ్ములను పంపుచున్నాను. నేను నా తండ్రి క్రియలను చేయని యెడల, నన్ను నమ్మకుడి".

67. అలాటప్పుడు, ఈ దినమును, క్రీస్తు చేసిన జీవపు క్రియలను క్రైస్తవుడు చేయవలసియున్నది. లేనట్లయితే "అది ఆలాగు కాదు" అని చెప్పు హక్కు మనకున్నది.

68. ఇపుడు గమనించుము, ఆయన క్రియలు ఆయనను చేసినవి... లేదా ఆయనను సృష్టికర్తయని గుర్తింపజేసినవి. "ఆయనే సృష్టికర్త" యై యుండెనని ఆయన చేసిన కార్యములు ఆయన జీవిత సాక్ష్యమునకు రాజపదముగా చేసినవి, దానినుండి తప్పించుకొనుటకు మరొకటి లేదు. కాబట్టి, వారి యొక్క బంగారపు బహుమతులు వారు బహూకరించినపుడు, వారి బహుమతులు దేవునితో సంపూర్ణ సఖ్యత కల్గియుండెను. వారు ఆయనకు బంగారము యిచ్చిరి, అది ఆయన దైవత్వాన్ని గుర్తింపజేస్తుంది. ఎల్లపుడు కిరీటము, బంగారు కిరీటము...బంగారు శిరస్సు, రాజైన నెబుకద్నెజరు. అదంతా, మీరు చూడుడి, అది...ఎల్లప్పుడు కూడా దైవత్వము

బంగారము ద్వారా గుర్తించబడుచున్నది.

69. ఇపుడు సాంబ్రాణి. వీటిని మనము త్వరగా చేరుకుందాము. సాంబ్రాణి యెహోవాకు అర్పణచేయు అర్పణయై యున్నది. ఈ లేఖనములు మీరు గుర్తుపెట్టుకోవాలనుకున్నట్లయితే, లేవికాండం 2:2 మరియు లేవి కాండం 16:6 నుండి 15 వరకు. యెహోవాకు అర్పణ అర్పించుట, అది యాజకత్వము యొక్క క్రమ పద్ధతి యని మనం కనుగొనుచున్నాము. అతడు అర్పణను తయారు చేయునపుడు, పాపపరిహారార్ధ బలికి, దానిని కలిపి తయారుచేయవలసియున్నది. మిగతా వస్తువులు తీసికొని వారు దానితో కలుపుతారు. నైవేద్యమునకు మరియు అల్లాడింపబడు అర్పణకు సాంబ్రాణి వాడుదురు. ఎందుకనగా అది, సాంబ్రాణిచేత మర్దనము చేయబడితేనే అది యోహోవాకు అంగీకృతమౌతుంది. అనగా దాని అర్థం : దేవునికి, యెహోవాకు పరిచర్య అని అర్థం. ఆయన దైవము అని మనం కనుగొన్నాము. వారు, ఆయన యొద్దకు సాంబ్రాణిని తీసికొని వచ్చిరి, ఆయన యెహోవాకు ఒక పరిచర్య పోలికగా యుండెను. యేసు, యోహోవా యొక్క సేవకుడు.

70. ఇపుడు, పరిశుద్ధ మత్తయి 12:15 నుండి 21 వరకు ఆయన యెహోవా సేవకుడని మనం చూడగల్గుతున్నాము. “ఇదిగో ఈయన నా సేవకుడు, ఈయన యందు నేను ఆనందించుచున్నాను” (మరియు ఆయన) మరియు ఆయన మీద నా బలమును నుంచెదను”. కాబట్టి ఆయన యొక్క జీవితము యెహోవా పని కొరకు సాంబ్రాణివలె మర్ధనం చేయబడినది. ఆహా! ఎటువంటి బహుమతులను జ్ఞానులు అర్పించిరోకదా! చూశారా! అది వారికి యొకటి…వారు యిచ్చిన బహుమతి, యేసు, యెహోవా యొక్క సేవకుడని ఒకటి గుర్తింపుచేస్తుంది.

71. మన యొక్క జీవితాలు గుర్తింపచేయబడుటకై, మనము అలాగు చేయగల్గితే, చూశారా! మన యొక్క జీవితములు యెహోవా సేవకులమని గుర్తించబడవలసియున్నది. ఆయన యెహోవా సేవకుడైయుండెననుటకు సాంబ్రాణి, అందుకై యుండెను.

72. ఇపుడు, బోళము, m-y-r-r-h మరణించిని వారిని అభిషేకించుదురు. (వారికి పూయుదురు) పరిశుద్ధ యోహాను 19వ అధ్యాయం 39వ వచనములో అది యేసు యొక్క పాతిపెట్టబడు పరిచర్యకై వెళ్ళినపుడు ఆయనకు పూయుటకై ఈ బోళమును తీసికొని వెళ్ళిరి. ఎందుకనగా యెహోవా నిమిత్తమై ఆయన మరణమునకు సేవకుడై యుండవలసియుండెను. చూశారా? ఒకరు మరణించవలసియుండెను. దేవుని కొరకై జరిగించబడు ఒక పరిచర్యయుండెను. దేవుడే తనకుతాను తప్ప, అది చేయుటకు మరెవ్వరు యోగ్యులు లేకుండిరి, కనుక, బోళము తెచ్చుటయనగా, దైవత్వముతోను, పరిచర్యతోను, ఆయన బోళముతో పూయబడెనని (యిది) చూపుచున్నది. అసంపూర్ణుని రక్షించుటకై ఈ దైవత్వము మరణములో పెట్టబడవలసియుండెను. ఓ ఎంతటి ఘనమైన విషయం!!

73. సర్వ సృష్టి నశించి పోయినది. ఏడు ముద్రలలో దానిని మనము పఠనము చేశాము. చూశారా! సృష్టి అంతా నశించిపోయినది. ప్రతీది అయిపోయినది. అదంతా సాతానుకు సంబంధించినదైపోయినది. అతడు దానికి వారసుడయ్యాడు. ఇంకా దానికతడు హక్కుదారుడైయున్నాడు. ఖచ్చితంగా అతడది చేస్తున్నాడు. ఆ కారణం చేతనే మనం పోట్లాడుకుంటు ఈ ఇబ్బందులన్ని కల్గియుంటున్నాము. ప్రతి రాజ్యమును అతడు స్వాధీనమందుంచుకొనియున్నాడు. సాతాను అది చేస్తాడు. ప్రతి యొక్క ప్రభుత్వము, ప్రతియొక్క రాజు, ప్రతి రాజ్యము సాతాను తన ఆధీనంలో ఉంచుకొన్నాడు. ప్రపంచమంతా కూడా సాతాను ద్వారా ఆధీనంలో యుంచబడినది. సాతాను ద్వారా నడిపింపబడుతుంది. మనకున్న యిబ్బందులు ఆకారణంచేతనే వచ్చుచున్నవి. బైబిల్ యొక్క ఏ చదువరియైన, లేదా ఎవరైనా మీకది చెప్పగలడు, సాతాను...బైబిల్ గ్రంథమే, అతడది చేశాడని తెలియచెప్తుంది,, చూశారా, లోకమును తన స్వాధీనమందుంచుకొనిన వాడు అతడు. అయితే, క్రీస్తు దానికి వారసుడౌతాడు, ఎందుకనగా ఆయన మన యొక్క విమోచకుడు. సమస్త సృష్టిని విముక్తిచేయుటకై ఆయన వచ్చెను. మరేది అది చేయలేదు. ఆయన తప్ప.

74. ఆ కారణంచేతనే మనుష్యుడు లేకుండ, దేవుడు ఏదీ చేయడు. ఆయన ఎల్లప్పుడు మనుష్యుని ద్వారానే చేయును. ఎందుకనగా ఆయన మనుష్యుని వాడుకోవలసియుండెను. ఆయన రక్షకుడగు ఆయన గుణ లక్షణమును కనపరచుటకు ఆయన వాడుకొనున మానవుడే. ఆయన తన స్వరూపమున మానవుని చేయవలసియుండెను, ఆయనవలె ఒకనిగా చేసి, స్వేచ్ఛాయుతమైన నైతికబాధ్యతపై అతనిని యుంచి ఏవిధముగా అతడు నడువవలె నంటే ఆవిధముగా అతడు నడుచునట్లుగా అతనియుంచెను. అతని ఎన్నికను అతడే చేసికోగలడు. ఈ ఎంపిక మానవునికి యిచ్చుట ద్వారా, అతడు పడిపోవునని ఆయనకు తెలుసు. కాబట్టి, ఆయనకు సహకారిగా మానవుని ఆయన చేసికొన్నాడు. మనుష్యుని ద్వారా తప్ప ఆయన ఏదీ చేయడు.

75. విమోచనా కార్యమంతయు మానవుని వలనే వచ్చెను. హల్లెలూయ! మరణము మొదటి మానవుని ద్వారా వచ్చెను, జీవము రెండవ ఆదాము ద్వారా వచ్చెను. అవునా! అక్కడే నీవున్నావు! ఆయన ఏదియు చేయడు. ఎందుకనగా, అందుకొరకు మనుష్యుని ఆయన వాడుకొనవలసి వచ్చెను. ఆ తరువాత తిరిగి విమోచించుటకొరకు మానవుని ఆయన వాడుకొనెను. కాబట్టి దైవత్వము యెహోవా ఆయెను...లేక యెహోవా ఆయన దైవము మరియు ఆయన ఒక చిన్న బిడ్డ ఆయెను. ఆయన పాపిని విమోచించుటకై ఆయన పాపము రూపముగా మారెను. చూశారా! అక్కడే సమస్తము యున్నది.

76. అదేంటో చూడు!...యేసుక్రీస్తుకు ఆ బహుమతులు ఏవిధముగా సరిపోయినవో చూడు! చూశారా! బంగారము ఆయన దైవత్వమును గూర్చి మాట్లాడుతుంది. వారు అన్యులుకాదు. వారు దేవుని వలన ప్రేరేపించబడిన వారు. వారు, ఒకటేదో ఊహించలేదు. అదక్కడే ఋజువుపరచినది. చివరకు జ్ఞానులు, అతీతమైన దానిని వీరు చూశారు. ఎందుచేతనగా, వారు అర్పించిన వారి యొక్క స్వంత బహుమతే, వారు చూచిన అతీతమైన దానిని గూర్చిన మంచి సాక్షమును గుర్తింపజేసినది. ఎందుకని అది సంపూర్ణంగా మాట్లాడు చున్నది. ఎందుకనగా వారు "బంగారమును" తీసికొని వచ్చిరి అని అది "దైవత్వము". వారు "సాంబ్రాణి"ని తీసుకొనవచ్చిరి,

అది "పరిచర్య". మరియు వారు "బోళము" తీసుకొనివచ్చిరి, అది ఆయన మరణము కొరకు. ఆయన చిన్నవాడైయున్నప్పుడు, ఆమేన్! శరీరరూపములో నున్న మరణములో దైవత్వం పెట్టబడెనని చూపుతున్నది. తద్వారా పడిపోయిన మానవుని విమోచించుట కొరకై ప్రజలు దానిని ఏలాగు నిరాకరించగలరు?.

77. నీవు గ్రహించగల్గినపుడు: మనం యిక్కడ ఏం చేస్తున్నాం? మనం ఎక్కడ నుండి వచ్చాము లేక ఎందు నిమిత్తమై మనం యిక్కడు న్నాము? అకస్మాత్తుగా మనమిక్కడ పెట్టబడలేదు. మనమిక్కడ ఒక ఉద్దేశ్యం కొరకు ఉంచబడ్డాము. మరియు ఆ ఉద్దేశ్యము కొరకు, మనము పని చేయవలసియున్నది. అయితే, ఆదిలో ఏవిధముగా చేశాడో, ఆవిధముగనే, మనము ఎక్కడ దానికి పనిచేయుచున్నామో లేక ఎక్కడ దానిని తృణీకరించుచున్నామో అట్టి స్వేచ్ఛాయుతమైన నైతికబాధ్యత నుండి యింకా వెనుకబడి పోయాము.

78. ఇక్కడున్న ఆ చిన్న ఆడపిల్లలకొరకై నేను ఎదురుచూస్తున్నాను. సహోదరుడా...ఏంటి?... పియానో వాయించుచున్న ఆ చిన్న అమ్మాయి అనుకుంటాను. నేను వారు పాడుతున్నపుడు నేను వినుచంటిని. ఇక్కడే రహదారిపైన వారిని గూర్చి, మేము మాట్లాడుకొంటున్నాము. వారి యొక్క సమస్త జీవితమును మరియు ప్రతీది కూడా ప్రతిష్ఠ చేసికున్న ఒక చిన్న కుటంబము యున్నది. ఆ కుటుంబం వైపు చూడుడి, ఎంత క్రమముగా వారున్నారో! వారి చిన్న ఆడపిల్లలను చూడండి. వారిక్కడే నిలబడియున్నారు. వయస్సు వచ్చిన స్త్రీలకు, యౌవన స్త్రీలకు ఆదర్శం, మరి అదేదైనను...

79. కొన్ని వారముల క్రితం నేను అక్కడకు అలాగు వెళ్ళితిని ...అక్కడున్న ఆ స్థలము పేరేంటో నాకు తెలియదు. ఇప్పుడు న్యూయార్కులో నున్నది. వారికి నగరం నిండా బీట్నిక్స్ (అమర్యాదకరమైన మనుష్యులు) యున్నారు. అక్కడున్న అమ్మాయిలు –పొట్టిబట్టలు వేసుకుంటారు. మరియు పైన ఏమి ఉండదు. దానిపై భాగమున బికిని (దానిని వారు అట్లాగు పిలుస్తారు) వేసికుంటారు. ఓ! అంతా వారి మనస్సులో ఏమియుంటే అదే చేస్తారు. అదేమైనప్పటికి కూడా, అతగా అది...ఎందుకని! వారు బీట్నిక్‌లు

కాబట్టి. ఏవైనను వారు చేయగలరు. క్రింద పడుకొని, పైకి లేవకూడదని అను కుంటారు. వారు క్రిందనే పడుకుంటారు, పైకి లేవరు. వెళ్ళిపోయి ఒకటి చేయాలనుకంటారు. అదే చేస్తారు. వారది కాదనుకుంటారా, వారది చేయరు. అయినప్పటికి వారి మనస్సు ఊరక పయనిస్తుంది! మార్పుచెందని మనస్సు ఏంచేస్తుంది! అది చేయుటకు నీకు హక్కు లేదు. ఎందుకనగా నీవు నీ సొత్తుకాదు. శరీరధారియైన దేవుని కుమారుడగు దైవము యైన యేసుక్రీస్తు ద్వారా మీరు కొనబడ్డారు. అయితే చూశారా! పాపము యొక్క ఉండ అవుట. ఔను.

80. అనేకమంది ఆడపిల్లలు అలాగుండుట, మీరు గమనించుడి. ఎందుకని, నాకైతే అది చీకటి సమయంలోని వెలుతురు. అది మేఘాలలో వెలుగు యున్నదని చూపుటకు వంకరిటింకరిగానున్నా దేవుని కొరడా యొక్క చీలికలతో నున్న వెలుగు! పాపము మధ్యలో నీతి యుండగలదు.

81. యేసు యొక్క తల్లి మరియు, నజరేతు పట్టణములోనున్నది. అది దేశములోని బహుహీనమైన పట్టణము. అయితే, ఆయన కుమారునికి జన్మనిచ్చుటకు, గుడ్డను పెట్టు పరికరముగా చేసికొనుటకు...ఒక బిడ్డ జన్మించుటకు ఒక స్త్రీని అక్కడ నుండే దేవుడు ఎన్నుకున్నాడు. మానవులను విమోచించుటకు మానవుల ద్వారానే దేవుడు పనిచేయును. నీవు సంపూర్తి గాను, నీకు కలిగిన సమస్తముతోను సమర్పణ చేసికున్నట్లయితే, మానవాళిని విమోచించుటకు నిన్ను తీసుకొని, నీ ద్వారా ఆయన పనిచేయును.

82. నీవు యౌవన స్త్రీవైనట్లయితే, నీ నడవడిని (శీలమును) సమర్పించుకొనుము. నీవు యౌవన పురుడవైనట్లయితే, నీ శీలమును సమర్పించుకొనుము. నీ మనస్సును, నీ తలంపులను సమర్పించుకో, నీ హృదయమును సమర్పించుకో, నీ ఆత్మను సమర్పించుకో, నిన్ను నీవే సమర్పించుకొనుము. దాని ద్వారా క్రీస్తును క్రియచేయనిమ్ము! ఆహా! ఎంతటి ఐశ్వర్యవంతమైన విషయం!! దాటిపోవుటకు కొన్ని నదులున్నవి, ఎక్కి పోవుటకు కొన్ని వంతెనలుయుంటివి, ముళ్ళతుప్పలు నీవు ఎదుర్కొనాలి, దట్టని పొదలు నీవు ఎదుర్కొనాలి, అడవులను నీవు ఎదుర్కొనాలి. ఎత్తైన కొండలు నీకెదురౌతవి, ఎత్తు ప్రదేశాలు నీవు ఎక్కాలి. నీవేమి చేస్తున్నావు?

చూడూ! ఒకానొక దినాన నీవు నిలబడి నీవు ఎక్కడినుండి వచ్చావో అక్కడ వెనుకకు చూడవలసియున్నది. మరియు నీవు స్వీకరంచిన సంఘటనల క్రమమునుబట్టి నీకు తీర్పు తీర్చబడును. నీ సమస్తమును పెట్టు- నీ సమస్తమును, ఆ యొక్క ఉత్తర నక్షత్రముపైన (దేవుని యొక్క కేంద్రము) నీ మనస్సును, నీ తలంపులను పెట్టుము. దాని యొద్ద నుండి కదలకుము. దానితోనే నిలబడు! అది, జ్ఞానులకు ఏవిధముగా చేసెనో, క్రీస్తునొద్దకు వారిని నేరుగా నడిపించెనో, అది నిన్ను కూడా నేరుగా నడిపించును.

83. మంచిది, ఆయనకు బోళము పూసిరి. మనము యిపుడు, యోహాను 12:1 నుండి 7 వరకు చూచెదము. ఖచ్చితంగా అదే ఆయన చేసినది. ఆయన (నిజమైన) సంపూర్ణమైన దేవుని యొక్క సేవకుడు. మరియు ఆయన దైవికమైన వరములన్నిటిచేత ఆయన పూయబడెను (అభిషేకించ బడెను). దేవుని యొక్క అన్ని వరముల చేత ఆయన అభిషేకించబడెను ఎందుకనగా ఆయన దేవుడైయుండెను. ఆయన దేవుడు. చూశారా, వారు ఆయనకు బహుమతులు తీసికొని వచ్చిరి.

84. ఇపుడు మనము...నేను ఆశిస్తున్నాను...వారిలో చాలామంది, ఇక్కడ అనేకులు ఒకటి నీకు పంపుతారు, నీకు తెలుసా! తిరిగి వెనుకకు పంపుటకు వచ్చునప్పటికి, నేనది చేయలేను. గమనించారా? అది ప్రపంచ మంతట. నేను దానిని చేయలేను. ప్రజలు వారిని వారు కనపరచుకొను విషయాలను, చిన్న సంఘటనలను...వారి యొక్క కృతజ్ఞతలు తదితరమైన వాటిని నేను శ్లాఘిస్తాను.

85. ఈ ధనవంతులు చేసినది అదే, మీరు జ్ఞానులైయుండి, వారు బంగారము, స్వచ్ఛమైన బంగారము తీసుకొనివచ్చారు. వారు ఎరిగినటు వంటి బహు శ్రేష్ఠమైన సాంబ్రాణిని తీసికొనివచ్చారు. వారు కనుగొనగల్గి నటువంటి బోళము వారు తెచ్చారు.

86. ఇక్కడ పరిశుద్ధ యోహాను 12లో, మనం గ్రహిస్తున్నాము, అక్కడ యీ స్త్రీ...మనకు చదువుటకు సమయమున్నట్లయితే, అయితే మిమ్ములను ఎక్కుసేపు ఉంచుటకు నేనిష్టపడుటలేదు. అవును! ఎందుకంటె రేపు, సోమవారమని నాకు తెలుసు. మీరు...మీలో కొందరు పనిచేయవలసి యుంటుంది. చూడుడి! వారు తెచ్చారు...ఒక విలువైన దానితో అభిషేకిం

చుటకు మరణపు వాసనను తీసివేయుటకు, ఆమె ఈ బోళము తీసుకొని వచ్చినది మరియు ఆమె అత్తర బుడ్డిని పగుటగొట్టి, దానిని యేసు తలపైన పోసినది. “ఇది బీదలకు యివ్వలసియున్నదిగదా” అని యూదా అన్నాడు. (“అతడు బీదల యెడల గౌరవముంచుట వలన కాదు గానీ, ఆరంభము నుండి అతడు దొంగయైయుండి, డబ్బుపట్టుకునేవాడు” అని చెప్పినది) అలాగు పెట్టుటకు బదులు ఇది అమ్మవలసియుంటున్నది అని అన్నాడు...”

87. “ఆమెను అలాగు చేయనీయుడి. ఎందుకనగా ఆమె దీనిని చేసినది...” అని యేసు చెప్పాడు. ఆయనను ఆ పాతిపెట్టుటకై ఇది ఆమె చేసినది. అవునా! ఆమె యొక్క పాపములు క్షమాపణనొందినందులకు ఆమె కల్గినదంతా ఖర్చుచేయునంతగా ఈ స్త్రీ అంతగా కృతజ్ఞత గల్గియున్నది. (ఆమె) అత్తర బుడ్డి తీసికొని దానిని పగులగొట్టి అత్తరు పోసినది, ఈ బోళము యొక్క మంచి సువాసనచే గదియంతా నిండిపోయినది. ఆయన మరణము నిమిత్తమై ఆయనను అంతగా అభిషేకించినది. ఇపుడు, చూడుడి! ఆమె ఏమి చేయుచున్నదో ఆమె ఎరుగకనే ఆమె పరిచర్య చేసినది. అయితే ఆమె దేవుని యందు ఎంతో కృతజ్ఞత కల్గియుండెను.

88. క్రిస్మస్ యెడల నీవు ఎంతగానో కృతజ్ఞత గల్గియున్నట్లయితే, “నేను-నేను జోనెసెస్‌కు ఒక బహుమతిని యిస్తాను, వారు తిరిగి నాకు ఒకటి యిస్తారు, నేను పొందుకున్నదేదో ఉదయం చేస్తాను” అని చెప్పుట కాదు. ఎందుకని నీవు నీ హృదయమును తెరచి, అందులో ఉన్నదేదో చూడకూడదు? ఇక్కడ ఉన్నదేదో నీవు కనుగొనకూడదు? అంగీకరించు... అది ఖాళీగాయుండినట్లు నీవు కనుగొన్నట్లయితే, అది వట్టి ఊహాజనితమైన సూక్తులతో యున్నదని మరియు-మరియు-మరియు లోక సంబంధమైన కోరికలతో నుండినట్లయితే, ఈ రాత్రే దానిని నింపమని క్రీస్తును నీవెందుకు అడుగకూడదు? అంగీకరించు...అది ఖాళీగాయుండినట్లు నీవు కనుగొన్నట్ల యితే, ఈ రాత్రే దానిని నింపమని క్రీస్తును నీవెందుకు అడుగకూడదు? ఈ రాత్రే తద్వారా నిజమైన క్రిస్మస్ అర్ధాన్ని నీవు పొందుకొనునట్లు అడుగ కూడదు? అది-అది క్రీస్తు నీలో ఉండుట, మానవ హృదయంలో దేవుడు నివాసముండుట, అదే నిజమైన క్రిస్మస్ యొక్క అర్థం.

89. అయితే మీరు చూశారా? ఈ దినమున మనమెంతో ప్రతికూలమై పోయాము. అది, అక్కడకు మనయొద్దకు దయ్యం వచ్చుచున్నటులయౌ చున్నది. (అక్కడ పూతలు పూసిన మిఠాయి పుల్లలు, మరియు ఒక– మరియు ఒక దుప్పి మరియు ఒక–మరియు ఒక బుగ్గమీసాల మనిషి, మరియు ఒక విమానం వలె ఆకాశవీధులలో ఎగురుట, మరియు ప్రపంచమంతటిని సందర్శించుట, యింకా నీవు వెనుక ఒక చిన్న బొమ్మల మూటకట్టుకొని ప్రతి యొక్క యింటిని, ప్రతి చిన్న బిడ్డను దర్శించుట) అది–అది యొక అబద్ధం. అది ఖచ్చితంగా ఒక అబద్ధం. అవునా ఇపుడు చూడుడి! అయితే ఎందుకు? ప్రజల మనస్సులను త్రిప్పుట కొరకై దయ్యం అది చేసినది.

90. వాణిజ్యపరమైన ప్రపంచము అందులో ప్రవేశించినది మరియు వారు... ఎందుకు? సంవత్సరమంతా కూడా వారు విశ్రాంతి పొందు నంతగా క్రిస్మస్ సమయంలో వారికి సమయం సరిపోతుంది. నిన్న, ఒక వ్యాపారస్తుని తో నేను మాట్లాడితిని. అతడు చెప్పాడు. “నీవు నాకు రెండు వరాలు యివ్వు. ఇక్కడ, నా యొక్క బంధమును యుంచకుండజేయనట్లయితే”, ఇంకా చెప్పాడు. “తరువాత క్రిస్మస్‌కు నేను వేచియుంటాను, నేను చేపలు పట్టగలను. రానున్న క్రిస్మస్ వరకు నేనేమి చేయగలుగుతానో దానిని చేస్తాను”. అని అన్నాడు. అయితే పిల్లలు వెళ్ళుచుండుట నేను చూస్తాను” అని అన్నాడు. “నా వ్యాపారాన్ని తెరచియుంచినంతగా వారిని యిక్కడే ఉంచుతాను. అది–అది చెల్లించు విషయములో, ఇతరత్రా నా చేతులకు సంబంధం యుండదు”. “క్రిస్మస్ సమయం వచ్చువరకు–నేనేది చేయను” అని అన్నాడు. మీరు గమనించారా! అది ఒక ఆరాధన, ఆరాధనయై యుండవలసి యుండగా ఎంతగానో అది వ్యాపార వస్తువైపోయినది.

91. దేవుడు తనకు తానైన నిండుగా యేసును ఎంతగానో అభిషేకించాడు...ఎంతవరకనగా లోకమునకు ఆయన దేవుని బహుమతి యగునంతగా అభిషేకించాడు. జ్ఞానులు, వారియొక్క బహుమతులు ఆయనకు అర్పించి బహు విశదముగా గుర్తిపబడ్డారు. ఆయన వారి నిమిత్తము ఏమి చేయబోతున్నాడో, మరియు ఆయన ఎవరైయున్నది వారి

హృదయములలో వారేమి ఎరిగియుండిరో, అది చూపుతుంది. కాబట్టి వారు మొదట చేసినదానికి (ఆశ్చర్యపడనవసరంలేదు). వారు సాగిలపడి సంపూర్ణ క్రమబద్ధముగనే ఆయనను ఆరాధన చేసిరి. వారు దానిని సరిగా అర్థం చేసికొనకముందు కూడా, వారు సాగిలపడి, ఆయనను ఆరాధించి అటు తరువాత వారి కానుకలు ఆయనకు బహూకరించిరి. నిజమైన క్రిస్మస్ జరిగించబడు పద్ధతి అది. ఆయనను ఆరాధించుము, తరువాత నీ యొక్క కానుకను బహూకరించుము. మీ శరీరమును సజీవయాగములు గా అనుకూలమైనదిగా, సంపూర్ణమైనదిగా దేవునికి సమర్పించుకొనుడి.

92. జ్ఞానులు అది చేసిన తరువాత ఏమి జరిగినదో మీకు తెలుసా? క్రీస్తు యొక్క తల్లి తండ్రి వారు... పెంపుడు తండ్రి (సహజంగా) మరియు తల్లి. ఎందుకంటె దేవుడు ఆయన యొక్క తల్లి తండ్రియైయుండెను. వారు జ్ఞానులని పిలుచుటలో ఆశ్చర్యమేదియులేదుసుమా! వారు జ్ఞానులే. వారు నిజముగా...జ్ఞానాన్ని కల్గియున్నవారే. ఈ దినమున మనుష్యుడు ఆవిధమైన, అదే జ్ఞానముగల వారలగా యుండినట్లయితే ఎంత బాగుండును! అది జ్ఞానులను క్రీస్తునొద్దకు నడిపించినది. ఆయన యొద్ద నుండి దూరమైపోవు వాడు బుద్ధిలేనివాడు. అయితే జ్ఞానిని అది క్రీస్తునొద్దకు నడిపించును.

93. ఇపుడు గమనించు! ఆయన ఎవరైయున్నది జ్ఞానులు గుర్తెరిగిన తరువాత ఆయన అదేయైయుండెనని లేఖనముల వలన మనము తెలుసు కుంటున్నాము. మరియు కొరకైన పరిచర్యలో దైవత్వము. దేని కొరకు? మరణము కొరకైన దేవుని పరిచర్యలోని దైవత్వము. లోకమునకు విముక్తి కల్గించుటకు, మరణము కొరకైన పరిచర్యలో యేసు దైవత్వము (దైవము) యైయుండెను. అయితే, అది చేయుటకై లోకము ఏమిచేసినది? దానిని వారు నిరాకరించారు. దానిని వారు తృణీకరించారు. ఎందుకని? వారిలో కొందరు, వారిలో ఒక పెద్ద వర్గంవారు అది చేశారు. ఎందుకనగా, ఎందుకు చేసిరనగా ఆయన మరణించాడు! వారన్నారు, “ఆయన దేవుడైయుండి మరణించడు” యని అన్నారు. ఆ మనుష్యుడు (శరీరము) దైవముకాదు. అయితే దైవత్వము శరీరములో యున్నది. ఈ శరీరము నశించిపోవల సియున్నది. నీతో నున్న క్రీస్తు మాత్రమే నిన్ను లేపుతాడు. అదే దైవత్వము,

నీలోనున్న దేవుడు.

94. ఇపుడు గమనించుడి. ఇపుడు, ఆవిధముగనే యిపుడు కూడా. గుర్తించబడిన దైవమును వారు నిరాకరిస్తారు. మీరు గ్రహించారా? వారు ఖచ్చితంగా వారి యొక్క పేరును సంఘ పుస్తకమందుంచి "నేను ఈ మనసూక్తి ద్వారా జీవించుటకు ప్రయత్నిస్తాను" అని చెప్తారు. దీని ద్వారా వారు యొక శపథం చేస్తారు. అయితే దైవత్వమును అంగీకరించుటకు వచ్చు నప్పటికి, వారు ఏలాగు చేశారో, ఆవిధముగనే ఆ రకమైన బహుమానమును వద్దని తెలియజేస్తారు...నీ యొక్క వరము ద్వారా నీవు తెలియపరచుకొనుట, దైవత్వముతో గుర్తించబడుటకు నీ సమస్తమును (ఉనికిని) నీవు దానికి యిస్తావు. అటు తరువాత ఆయనకు ఆయన దైవత్వము వ్యక్తపరచుటకు నీవేమైయున్నావో దాని ద్వారాను నీకున్నదంతా నీవు యిచ్చుట ద్వారా, దైవత్వంతో నీకై నీవు గుర్తింపచేసుకుంటావు.

95. మనమిపుడు జీవించుచున్న ఈ దినమున, క్రీస్తు ఈ దినమును యింకా...ఆయనకు ఈయనకు గుర్తింపజేసుకుంటున్నాడు : ప్రజల మధ్య దైవత్వము ఆయన యింకా దైవమే. ఎందుకనగా ఆయన వాక్యమై యున్నాడు. వాక్యము దానికదే జీవించుట మనము చూస్తున్నప్పుడు, అలాటప్పుడు, నరుడు ఏది చేయడని మన మెరుగుదుము. అది దైవత్వము మనుష్యుని ద్వారా వాక్యము ప్రత్యక్షపరచబడుట. యేసు, ఆయనకు ఆయనే యిలాగు చెప్పియుండెను. "కుమారుడు తనంతట తానే ఏదియు చేయడు. నేనేది చేయలేను. నేను మానవుడను". యేసు చెప్పాడు "గానీ నాలో నివసించు నా తండ్రియే, ఆయన చేయునవి, ఆయన నాకు చూపించును" ఆమేన్! అక్కడే నీవున్నావు! అదేంటి? దైవలక్షణము మానవునిలో గుర్తించ బడుట. ఇపుడు అలాటి విషయమే, దైవత్వము, ఈ దినము కొరకైన వాగ్దాన వాక్యము దానికదే నీలో గుర్తింపచేయగలదు. ఆమేన్! అలాగైతే దానిని పట్టుకోగలవా? నీవు దానిని నమ్మితివని చూపించుము. దైవత్వమే దానికి యివ్వుము. దానిని నమ్ముము. పరచర్య! నీ స్వంతమునకు మరియు నీ యొక్క ఆలోచనల కొరకు చనిపోవుటకు సంసిద్ధపడు. అయితే అప్పుడు ఆవిధముగా అది తృణీకరించబడినదో ఈ దినాన అది నిరాకరించబడినది.

96. గమనించుము: దేవుడు, జ్ఞానులను, వారితోపాటు వారి కానుకలను నడిపించాడు. ప్రయోగాత్మకముగానే రెండు సంవత్సరములు, ఆ నక్షత్రమును వారు వెంబడించారు. అవునా? జరిగినది ప్రకృతి సంబంధ మైన సంగతులు కాదని అది చూపుతుంది. చూశారా! ఎందుకనగా నక్షత్రములు వాటి వక్రసంచార కక్షస్థానములు దాటినట్లయితే, దాటిపోతే, ఒకటి వ్యత్యాసకరమైనదిగలదని అక్కడ అది చూపుతుంది. ఎందుకనగా... అది జరుగకముందు చాలా కాలము క్రితం వారు ఆ మార్గమును దాటవలసి యున్నది, ఆ జ్ఞాని దానిని చూడకుండనట్లయితే. చూశారా! వారు వచ్చు చున్న మార్గములు ఎరుగకుండనట్లయితే ఈ ఆకాశ వస్తువులు ఆ దారిన కదిలివెళ్ళునని ముందుగానే వారెరిగిన వారై, అక్కడ నుండి బయలుదేరి ఆ సమయమందు వారు బేత్లెహేమును దాటిపోయారు.

97. దేవుడు జ్ఞానిని నడిపించాడు ఎందుకనగా వారు సరైన కానుకలను కల్గియున్నారుకనుక. ఆయన కుమారుని గుర్తింపజేయుటకై సరైన గుర్తింపుగల కానుకను వారు పొందియున్నారు కనుక ఈ జ్ఞానులను దేవుడు నడిపించాడు. ఊ, ఆహా! మీరు గ్రహించారా? ఈ దినమందు జ్ఞానులను, ప్రభువు నామమునుబట్టి జ్ఞానులైనవారిని, ఒక దానిని కల్పించు కున్న వారినికాదు, గానీ, ఈ దినమునకు దేవుడు వాగ్ధానము చేసిన కానుక తో, యేసుక్రీస్తు నిన్న, నేడు, యుగయుగములు ఒక్కటేరీతిగా ఉన్నాడని గుర్తింపజేయుటకు దేవుడు నిన్ను నడిపించును. అక్కడే నీవున్నావు : జ్ఞానులైన మనుష్యులు!.

98. దేవుడు ఆ కానుకలను గుర్తింపజేశాడు, ఎందుకనగా ఆ కానుకలు ఆయనను గుర్తింపజేయునవి. ఈ దినమున, ఎవరైతే సంఘ పారంపర్యాచారములకు లోక కార్యకలాపాలకు దూరముగాయుండి, జీవము గల దేవుని వాక్యము వైపు చూచుచున్నారో, వారు జ్ఞానులు. దేవుడు ఆయన వాక్యమునుబట్టి ఆయన కుమారుని గుర్తింపజేయును. ఎందుకనగా ఆయన ఏమైయుండెనో అది అదే. "నేనును నా తండ్రియు ఏకమైయున్నామ" మరియు "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మనమధ్య

నివసించెను". ఈ రోజు, అదే వాక్యము ఆయన నిన్న నేడు యుగయుగములు ఒక్కటేరీతిగా ఉన్నాడు. జ్ఞానియైనవాడు దానిని అనుసరిస్తాడు. ఎందుకనగా దాని ద్వారానే ఆయనకు ఆయన గుర్తింపజేసుకొనుటకు దేవుడు జాగ్రత్త తీసికొనునది అదే. ఆమేన్! ఒక కానుక. దేవుని యొక్క గుర్తింపబడిన ఒక నిజమైన కానుక! ఆయనకు ఆయన గుర్తింపచేయుటకై అలాటిదైన ఒక దానిని దేవుడు భూమిపైకి తెచ్చెను.

99. బంగారము, బోళము మరియు సాంబ్రాణి ద్వారా ఆ విధముగా క్రీస్తు గుర్తించబడెను. ఆయన యొక్క జీవితము ఎలాగుండునోయను ఒక పోలికను చూపుటకు ఈ మనుష్యులు ముందుగా చూపించిరి. అవునా! ఆయన జనమును విమోచించుటకై చనిపోవు పరిచర్య ప్రత్యక్షత, దైవత్వము. ఎందుకనగా "ఆయన తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించును". లోకమును రక్షించుటకు కాదు, తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించుటకు. "కొరకు–ఆయన నామమునందు అన్యజనులు నమ్మక ముంచుదురు". అని యిక్కడ బైబిల్ చెప్పుచున్నది చూశారా? అన్యులు ఆయన నామమందు నమ్మకముంచెదరు. ఆమేన్. మరోమాటలలో పెండ్లి కుమార్తె, అన్యులలో నుండి పిలువబడినవారు, యేసుక్రీస్తు నామములో విశ్వాసముంచెదరు.ఆయన నామములో అన్యులు విశ్వాసముంచెదరు". దేవుడు వారిని నడిపించాడు. వారు...వారు సమర్పించియున్న కానుకలు కాలమునకు సరిపోయినవి.

100. గమనించుడి! నేను చెప్పినట్లుగా, దేవుడు...ఆయన–ఆయన ఆదికాండంలో, ఆదిలో ఆయన వాక్యమును విభజించెను. నేను ఆదికాండము ను తీసికొని బైబిల్ గ్రంథములోన్ను ప్రతి కాలమును, యిక్కడ ఈ కాలము వరకు మీకు చూపించెదను. ఈరోజు మనకున్నటువంటి అన్ని మత పద్ధతులు, తదితరమైనవి, ఆదికాండంలో ఎక్కడున్నవో ఖచ్చితంగా మీకు చూపించగలను. అవునా?.

101. దేవుడు ఆయన వాక్యమును ఇక్కడ ఎంతో యిచ్చాడు. ఇక్కడ ఎంతో యిచ్చాడు, యిక్కడ ఎంతో యిచ్చాడు. ప్రతి కాలానికి యిచ్చాడు. అటు తరువాత ఆయన వాక్యము నెరవేర్పు జరుగుటకు అభిషేకించి ప్రవక్తను

పంపాడు. రాబోతున్న యింకొక దానిని అది బలపరుస్తుంది. చూశారా? ఉదాహరణముగా మెస్సీయను అది ఎల్లప్పుడూ బలపరుస్తుంది. ప్రతి ప్రవక్త తన యొక్క స్వంత జీవితములో, తన స్వంత ఉనికిలో, ఈ దినమునకు యివ్వబడిన వాక్యములో, అతడు వచ్చి వ్రాయబడిన వాక్యమును నెరవేర్చి రాబోతున్న మరొకరు ఎవరైయుండెనో దానిని ముందుగా తెలియజేసెను. మరియు వారిలో ప్రతి యొక్కరు ఆయనను గూర్చియే మాట్లాడిరి. (ఆమేన్) ఎందుకనగా ఆయనే సర్వసంపూర్ణతయైయుండెను, ఆయన ప్రవక్తల యొక్క ప్రధానుడైయుండెను, ఆయన దేవుని యొక్క వాక్యమైయుండెను, ఆయనే ప్రవక్తలైయుండెను. ఆమేన్! అదే ఆయన. గమనించు. ఆయన ఏమై యుండెనో అదెంతటి అద్భుతం! ఆ ప్రవక్తలందరిలో ఆయన యుండెను.

102. ఆ తరువాత, ఆయన వచ్చినపుడు ప్రవక్తలందరిలోని సంపూర్ణ ప్రత్యక్షత ఆయనే, ఎందుకనగా వారు ప్రభువు యొక్క వాక్యమైయుండిరి. ఆయనకు ఆయనే చెప్పాడు. "దేవుని వాక్యము ఎవరియొద్దకు వచ్చునో వారిని మీరు దైవములు పిలచినయెడల "నేను దేవుని కుమారుడను అని చెప్పినందుకు మీరు నన్నెలా గద్దిస్తున్నారు?" అవునా, చివరకు ఆ కాలంలో యున్నవారు దైవములుగా గుర్తించబడిరి. దేవుడే వారిని దైవములు అని పిలచెను. వారేమైయుండిరి? ఆయన వాక్యము యొక్క ప్రత్యక్షత యై యుండిరి వారు. ఇక్కడే, ఆయన వాక్యము యొక్క సర్వ సంపూర్ణత, దైవత్వం శరీరరూపమున యుండెను. దైవత్వము శరీరములో ప్రత్యక్షమాయెను.

103. గమనించుడి! ఈ మనుష్యులు తీసికొనివచ్చిన ఈ కానుకలు, వాటిని వారు ప్రవక్త యొద్దకు తీసికొని రాలేరు. అది సమంజము కాదు. అవును కాదా? ఆ కానుకలు ఏలీయా యొద్దకు వెళ్ళలేవు, అవి మోషే యొద్దకు వెళ్ళలేవు. అవి ఆయన యొద్దకే రావలసియున్నది. ఆ దినమునకు ఆ కానుకలు ఖండితంగా వర్తించును. మరియు ఈ కానుకల ద్వారా ఆయన ఎవరైయుండునది గుర్తించబడుతుంది. ఇక్కడే దేవుడే ఆయనను భద్రపరచాడు. సంపూర్ణమైన వెలుగును వారు కనుగొను వరకు రెండు సంవత్సరములు కాపాడెను. ఎంత ఖచ్చితముగా అది సరిపోయినదో చూడుడి!.

104. ఈ రోజు కూడ అదే. నమ్మకమైన వారు, మంచివారు, నిజమైన ప్రజలు మనకున్నారు. అయితే, మీరు చూడుడి! అందులో ఈ దినమును గుర్తింపజేయుటకు అక్కడ నుండి ఒకటి రాబోవుచున్నది. దేవుడు ఎల్లప్పుడు అది చేయును. ఈ సంగతులన్నీ జరుగునని పలుకబడిన దినము ఈ దినమే. ఎక్కువమంది ఉండరు. చాలా తక్కువమంది, రక్షించబడువారు కొద్దిమంది మాత్రమే. అలాగని బైబిల్ తెలియజేస్తుంది. గుప్పిటంతమందే యుందురు.

105. యేసు, తానే తెలియజేశాడు. "నోవహు దినములో నున్నరీతిగా, ఎనిమిది ఆత్మలే రక్షించబడెను". ఇటువంటి తరమును పోలియున్న తరములో నుండి ఎనిమిది ఆత్మలు! "నోవహు దినములో ఉన్నరీతిగా ఉండును". అదేంటి? గొప్పదైన పరిజ్ఞానముగలవారు, గొప్ప పనివారు, గొప్ప భవన నిర్మాణికులు, వారికున్నదంతా గొప్పదే. ఈ నవ నాగరికత ఆ విధముగా యున్నది. గొప్ప వస్తువులు వారికున్నవి. "నోవహు దినములలో ఉన్నట్లు మనుష్య కుమారుని దినములలో ఉండును" అవునా? ఆయన వాగ్దాన వాక్యమును గుర్తింపజేయుటకు దేవునికి నోవహు ఉన్నాడు. అది ఎంతో సరిపోలియుండెను. "నరుని ఆయన నాశనము చేయును" అని అతడు చెప్పిన దేవుని యొక్క వాక్యముకు ఓడ సరిగ్గా సరిపోయినది. అయితే, అతడు రక్షించగల్గినది అతడు రక్షించెను.

106. ఈ యొక్క జ్ఞానులు గుర్తించబడిన వారి కానుకలు తీసికొనివచ్చుచున్నారు. వారి యొక్క కానుకలు అదేయైయున్నది గుర్తింప జేస్తుంది. ఆ కారణంచేతనే వారు వేసిన ప్రతి యొక్క కదలికలో దేవుడు ఆ బహుమతులను భద్రపరచెను. ఆ కానుకలతో వారు చేరువరకు ఆయన దానిని భద్రపరచాడు. ఎందుకనగా అవి ఆ కాలమునకు సరియై యున్నవి. నా సంఘము దానిని అర్థం చేసికుంటుందా? అదే యిపుడు జరుగుచు యున్నది! మీ తలలపైన అది యుండదని నేననుకుంటున్నాను. నేనది సంపూర్తిగా ఉపమానంలో మాట్లాడవలసియున్నది. మీరు చూస్తున్నారా, అయితే మీరు చూశారా? ఈ దినమునకు అనగా లవొదికయ కు సరిగా సరిపోయినటువంటి జరిగే సంగతులు అది. ఇది సరిపోయే సమయము!

ఆ హేతువునేతనే దేవుడు దానిని కాపాడెను. చూశారా! ఆయననే గుర్తింపజేయు వరకు నేరుగా అది తీసుకురాబడెను. కానుకలు, అది మరణించవలసి వచ్చినప్పటికి, అది వారి యొక్క మార్గమునకు అడ్డుబండగా పెట్టబడుతుంది. అది సరిపోయే సమయం, దినమునకు సరిపోయేది, అవునది నిజం! ఆ కారణంచేత ఆయన ఉండవలసిన రీతిన ఆయన ఉండునటుల దేవుడు దానిని కాపాడెను. ఆయన ఉద్దేశ్యం నెరవేరువరకు ఆయన దానిని కాపాడును.

107. ఓ! అదే క్రమములోనున్న ఒక కథను నేను యీ మధ్యనే చదివినది ఒకటి నా మనస్సులోకి వస్తుంది. ఇక్కడే, ఈ దేశములో ఒక గొప్ప పట్టణమున్నది...న్యూయార్క్ అది. క్రిస్మస్ సమీపించు సమయం. ఒక పేద కుటుంబం ఒకటి ఉండెను. ఒక చిన్న తండ్రి, అతనికి క్షయవ్యాధి. మరియు అతడు...అతని భార్యకు క్షయవ్యాధి, వారెంతో నిరాధారులు. అతడు అతడొక విధమైన...అతడు బలహీనుడు కనుక ఎవరు అతనిని పనిలో పెట్టుకోలేదు. అతనికి విద్యలేదు. అతడు–అతని–ప్రజలు వద్దనెవారు.

108. అతడా విధంగా వెలివేయబడిన వాడిగా యుండెను. అతడు తిరుగులాడుఅయిపోయాడు తిరుగులాడువాడు అనగా ఏమిటో మీకు తెలుసా? అలాగు వెళ్ళిపోయి–ఒకటి తెచ్చుకొని, అక్కడక్కడకు వెళ్ళిపోయి వాటిని చిల్లరగా అమ్మి, నీవేమి పొందుకుంటావో, దానిని పొందుకొనుట, దాని ద్వారా ఏ కొద్ది లాభం సంపాదిస్తారో, దాని ద్వారానే జీవనం గడుపుటకు ప్రయత్నిస్తారు. కొద్దిగా...వెళ్ళిపోయి కొద్ది పిన్నులు, గుండుసూదులు, లోహపు ఉంగరములు, మరియు ఏవేవి వారు కొనగలరో వాటిని వెళ్ళి కొనునటు వంటి వీధిలోని చిల్లర వస్తువులు అమ్మేవానివలె యుండుట. మరియు అవి తీసికొని, ఒక పెన్నికి ఒక పొట్లం కొని వాటిని నికెల్‌కు కొనుట. ఒక పొట్లం మీద నాలుగు సెంట్లు చేసికొనుట, బహుశా దిన పరిచర్యలో కావచ్చునేమో! “అది–అది గొప్ప రుసుము పుచ్చుకొనుట” అని నీవు చెప్తావు. అయితే నీవు ఆలోచించు. ఒక్క రోజులో అంతా అమ్మివేస్తాడు. బహుశా ఒక్క రోజులో ఇరవై ముప్పయ్ అతడు చేస్తాడు (సంపాదిస్తాడు), అతనికొక కుటుంబము ఉన్నది.

109. బలహీనంగాయున్న –చిన్న భార్య, ఆమె– ఆమె చనిపోయినది.

110. అది రానున్న క్రిస్మస్ సమయం. ఆ చిన్న బాలికకు పోషకాహారలోపము ఎక్కువైపోయినది. సరియైన ఆహారము మొదలైనవి లేకపోవుటచేత ఎక్కువైపోయినది. ఆమెకు కూడా టి.బి. వచ్చినది. ఆమె చిన్న బిడ్డయైయుండెను. సుమారు ఎనిమిది, తొమ్మిది, పది సంవత్సరాలుండెను. క్రిస్మస్‌కు ఆమెకు ఎప్పుడు కూడా ఒక బొమ్మ కూడ లేదు. ఒక బహుమతిగా ఆమె కోరుకున్నది, ఒక బొమ్మ.

111. తండ్రి వైద్య సదుపాయాలు తదితరమైనవి యివ్వలేకుండెను... అతడు ఆ చిన్న బాలిక ఆహారము లేకుండుట చూశాడు. సంపాదించుటకై – కు–కు–కు క్రిస్మస్‌కు ఆమెకు బొమ్మ తెచ్చుటకు తగినంత ధనము పొందుకొనుటకు అతడు ప్రయత్నించాడు. ఏలాగైనా చిన్న బొమ్మ ఆమెకు తెచ్చుటకు ప్రయత్నించాడు. కాబట్టి క్రిస్మస్ సమయం వచ్చేస్తుంది. వాతావరణం చెడ్డగాయున్నది. ఆ చిన్న అమ్మాయికి ఒక రకమైన న్యూమోనియా బలపడిపోయినది. మరియు–మరియు, అయ్యో క్రిస్మస్‌కు కొద్ది వారాలక్రితమే అలాగు జరిగినది, తండ్రి, బహుశా పగిలిన గుండెతో చిన్న డబ్బా దగ్గరకు వెళ్ళిపోయి, డబ్బులు బయటకు తీసికున్నాడు. అతని చిన్న అమ్మాయిని గూర్చి తలంచాడు. చిన్న ఆడపిల్లలకు కావలసిన చిన్న ఆడపిల్లల బొమ్మ ఆమెకు కావాలి. చూశారా! అది యొక కాబోతున్న చిన్న తల్లి.

112. మీరు గమనించితే ఒక చిన్న ఆడపిల్ల, ఒక బొమ్మ కొరకై వెళ్ళితే ఎందుకనగా ఆమె...ఆమె యొక్క స్వభావము అది. ఆమె–ఆమె కాబోతున్న తల్లి. ఆమె బ్రతికి, యిక యితరమైనవి జరిగితే, ఒక దినాన ఆమె తల్లియౌతుంది. ఆమె స్వభావమది, మీకు తెలుసా? ఆ కారణంచేత, చిన్న ఆడ పిల్లలు చిన్న బొమ్మలను యిష్టపడతారు. దానిని గూర్చి భద్రత తీసికొనుటకు ఆమె యిష్టపడుతుంది. కారణం కేవలం ఆమె కార్యరూపముగా, ఆమె యొక చిన్న తల్లి.

113. ఆమె చిన్న బొమ్మను కోరుకుంది. ఒక్కటి కూడా ఆమెకు ఏనాడు లేదు. ఆమె ఒక చిన్న బొమ్మ తెచ్చుకొనుటకు, అతడు దాచగల్గిన

దంతా తండ్రి పొదుపు చేశాడు. అయితే ఆమె చనిపోయింది.

114. తండ్రి, ఒక రకంగా మతి తప్పిపోయాడు. అతని భార్య తీసికొనబడినది. అతని యొక్క  చిన్న కుమార్తె తీసికొనబడినది. ఎంత వరకనగా ఆమె...పాతిపెట్టబడినప్పటికి కూడా యింకా అతడు...ప్రతి రాత్రి, పడకనొద్దకు వెళ్ళిపోయి ఈ చిన్న ఆడపిల్లతో ఒకవిధంగా మాట్లాడుచున్న ట్లుండె స్థితికి అతని మనస్సు మారి పోయినది. అయితే అతడు, ఆమెతో మాట్లాడుచున్నట్లు, యింకా "హనీ, ఎంతో సేపుకాదు, నాన్న వెళ్ళిపోయి క్రిస్మస్ కొరకు యీ బొమ్మ తీసికొని వస్తాడు" నాన్న నీకు బొమ్మ వాగ్ధానం చేశాడు. నేను-నేను నేనది నీకు తీసికొనివస్తాను" అని అనుచున్నట్లు అతడు తలంచేవాడు.

115. చివరకు, క్రిస్మస్ వచ్చింది. సహజంగా అదెలాయుంటుందో మీకు తెలుసా ధనవంతులకు వారి-వారి  యొక్క పెద్ద విందులు చేస్తారు, మరియు- మరియు క్రొవ్వొత్తులు వెలిగిస్తారు, ఆలయాలలో పెద్ద పెద్ద ప్రార్ధన ఏర్పాట్లు మరియు యేసును గూర్చి మాట్లాడటం, మొదలైనవి చేస్తారు (సంఘాలలో చేస్తారు) ఆలయాలలో అన్ని రకములైన యదాతథంగా జరిగే ప్రార్ధనలు, పాటలు, సంగీతములు మొదలైనవి చేస్తారు. దీనంతటి వెనుక, చిన్న సందుల్లో ఏం జరుగుతుందో కొద్దిగా మాత్రమే వారికి తెలుసు.

116. అక్కడ వెనుకయున్న యితడు, తనకు తానేనన్నట్లుగా ఉన్నాడు. ఆ చిన్న ఆడపిల్లకు ఆ బొమ్మ ఎంతో అవసరమని అతడు ఆశపడ్డాడు. ఎందుకనగా ఆ చిన్న బొమ్మ కొరకు ఆమె ఎంతో బ్రతిమిలాడినది. కాబట్టి, అతడు వీధిలోకి వెళ్ళిపోయి, ఒక-ఒక చిన్న వస్తువును, చిరిగిపోయిన బొమ్మను కొని తెచ్చాడు, బహుశా అది ముప్పయ్ సెంట్లు యుంటుంది. మురికాగానున్నది ఒకటి చిన్నది కొని తెచ్చాడు. ఆ రాత్రి నిజంగా చాలా చలిరాత్రి. సాక్షాత్తు తీరప్రాంతప్రాంతములో న్యూయార్క్‌లో చలిగాలులు వీచు చున్నవి. మంచు అక్కడ పడుతుంది.

117. వీధులు నిండిపోయినవి. నాల్గువైపుల మూసియున్న కార్ల లోపల ప్రజలు ఉండిపోయారని నేను అనుకుంటున్నాను. త్రాగుబోతుల విందులు, మరియు క్రీస్తు యొక్క జన్మదినపండుగ. అమితంగా త్రాగినవారు

ఈ రాత్రి మనం మాట్లాడుకున్న, యీ సంగతులన్నీ, అది చేయుటయే సరైన మార్గమని ఆలోచించుటకు వారు ప్రయత్నించుచున్నారు. అది కేవలం వారి యొక్క గతములోని దుఃఖములు మొదలైనవి త్రాగివేయుచున్నారు. అది చేయుటయే వారివిధానము. వారందరు.

118. నిన్న దుకాణపు కొట్టులో నిలబడియుంటిని. ఒక స్త్రీ ఒక దానిని గూర్చి మాట్లాడుచున్నది. ఇద్దరు ఆడపిల్లలు కలసికొని వాళ్ళ నాన్నకు వారేమి తీసుకొనిరావలసియున్నది. దానిని తెలుసుకోవాలని వారనుకుంటు న్నారు. "సరే, అతడు..." అని అందులో ఒకరు చెప్పారు. ఆమె ఒక రకమైన సిగరెట్టుపెట్టె తెచ్చినది. ఇంకొకరు నాసిరకపు విస్కీ మరియు – మరియు–మరియు పేకాటకార్డులు అతనికి తెచ్చినది. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క జన్మకు జ్ఞాపకార్ధ బహుమతి యిచ్చుట అదేనా? ఆవిధముగా అది కొనసాగిపోతుంది. చూశారా! అదొక పెద్ద ఆడంబరములతో కూడిన తళుకు బెళుకులు. అందులో ఏవిధమైన క్రిస్మస్ లేదు.

119. కాబట్టి, ఈ చిన్న మనిషి, తాను తిరుగుతూనేయున్నాడు. తన యొక్క చిన్న బాలిక ఆమె చనిపోయిందని అతనికి తెలుసు. అయితే ఏవిధముగా నైతేనేం అతడు వెళ్ళిపోయి బొమ్మను కొన్నాడు. "నేను నడుస్తూనే యుంటాను ఏదో యొక చోట నేనామెను చూస్తాను. ఇక్కడ వీధిలో ఒక చోట ఆమె యుంటుంది. నేనామెను కనుగొంటాను" అని అతడనుకొన్నాడు. అతడు నడుస్తూనే ఉన్నాడు.

120. అతడు–అతడు తనను తాను బుద్ధిహీనునిగా చేసికొనలేదు. ఆ చిన్న గుడిసెలో నుండి, ఆ చిన్నదైన చిరిగిన మురికి పడకలో నుండి తిరిగి వెనుకకు రాదు, అయితే పాతిపెట్టబడినది. కాబట్టి అతనికి– అతనికి తెలుసు. వీధిలో ఆమెను కనుగొందునని అతడు తలంచాడు. "నేను నడిచిపోతూనేయుంటాను" అని అతడన్నాడు. వారు, వారి యొక్క పండుగ పాటలతో కొనసాగివెళ్ళుచుండగా, ఇతడు సందులు గొందులలో గుండా వెళ్ళి పోతున్నాడు. ఈ చిన్న మురికి బొమ్మ మూటను పట్టుకొని చిన్న సందుల్లో వెళ్ళిపోతున్నాడు. తన కోటు గుండె యొద్ద దాని పెట్టుకొని, తన యొక్క చిన్న కుమార్తెను గూర్చి ఆలోచనచేస్తూ వెళ్తున్నాడు.

121. చివరకు ఒక పోలీసు అతనిని చూడటం తటస్థించినది. పోలీసు తాను కూడా కొంచెం త్రాగే ఉన్నాడు. అతడు సందులోకి పరుగు తీసి ఈ ముసలాయనను గట్టిగా పట్టుకొని చుట్టూ త్రిప్పాడు. "ఇక్కడేంటి తిరుగుతూ ఉన్నావు?" అని అడిగాడు.

122. "అయ్యా, ఈ చిన్న బొమ్మను నా యొక్క కుమార్తె యొద్దకు తీసికొని వెళ్తున్నాను" అని అతడు చెప్పాడు.

123. "నీవెక్కడ నివాసముంటున్నావు?" అని అతడడిగాడు. అతడెక్కడుంటున్నాడో, అతడు చెప్పాడు, "సరే, ఆ స్థలానికి దూరంగా నీవు వెళ్తున్నావు. నీవు త్రాగియున్నావు. యింకొక దారిన వెనుకకు వెళ్ళు" అని అన్నాడు.

124. చెప్పాడు, "అయ్యా! నేను -నేను- త్రాగలేదు. నా చిన్న బిడ్డకు క్రిస్మస్ కొరకు నేను-నేను చిన్న బొమ్మను తీసికొని వస్తానని వాగ్ధానం చేశాను" మరియు "చిన్న బాలికకు ఒక సరియైన బహుమతి ఒక చిన్న బొమ్మ" అని చెప్పాడు.

125. "నన్ను చూడనీయ్" అని అతడడిగాడు. కాబట్టి చిరిగిపోయిన మురికిగాయున్న ఒక చిన్న బొమ్మను అతనికి చూపించాడు. అతడు చిన్నబొమ్మను రొమ్మునకు (ఆనించుకొని) పట్టుకున్నాడు...కాబట్టి సగం త్రాగిన పోలీసు, తనకు తాను కదలలేక కదలి వెళ్ళిపోయాడు. (ఆ) ముసలాయన చిన్న సందులోకి వెళ్ళిపోయాడు. మంచు విపరీతంగా పడుతుంది.

126. మధ్య రాత్రివేళ విందులన్ని నిలచిపోయినవి. తరువాత ఉదయం మంచు ఆగిపోయినది. సూర్యుడు ఉదయించాడు. కాబట్టి వారు...వారి యొక్క ఆనందకరమైన విందులతో యున్నారు...వారి తలల పైన ఐస్ సంచులతో యున్నారు. క్రీస్తు యొక్క జన్మ యొక్క పండుగ వలన- అమితంగా త్రాగియుండుట వలన అలాగున్నారు. మరియు-అలాగు అవన్ని జరిగించుట ద్వారా, ఆ విధంగా యుండుట వలన వారిలో అవివేకుల గొంతుక బొంగురుపోయినది.

127. అయితే చిన్న సందులోని చివరిలో ఈ ముసలి మనిషిని వారు కను గొన్నారు. వారు అతనిని పైకి త్రిప్పినపుడు, అతని గుండె

ప్రక్కగా పైన చిన్న బొమ్మను అతడుంచుకొనియున్నాడు, అతడు ఆ బహుమతిని ఆమె యొద్దకు తీసికొని వెళ్ళియుండెనని నేను తలుస్తున్నాను. ఇక్కడకాదు , అతడు ఆమెను మరొక దేశములో కనుగొన్నాడు. అతడు–అతడు–అతడు బొమ్మను తీసికొని వచ్చాడు. అది సరియైన బహుమతే. (దేవా! కనికరము చూపుము) అయినను అది అతని యొక్క మరణమంత విలువగలిగినది. ఆమె పాతిపెట్టబడినది కనుక, బహుమతిని ఆమెకు యిచ్చుటకు లోకంలో మరొక మార్గములేదు. అయితే అది చేయుటకు ఒకే ఒక మార్గము, ఆవిధంగా వెళ్ళిపోవుటే. ఆ యొక్క చిన్న బొమ్మ, మురికిగా కనబడు ఆ బొమ్మ అదెంతో విలువైనది కాదని నేను ఊహిస్తున్నాను. దానియెడల అతడేమి చేశాడు? అతడు చేసిన వాగ్ధానమును అతడు నెరవేర్చాడు. అతని యొక్క మురికి హస్తాలు, ఆ చిన్న బొమ్మ మీదయుండగా, అందును గూర్చి ప్రజలేమని అనుకున్నా ఫరవాలేదు. అయితే అది – తన యొక్క చిన్న బాలికకు చేసిన వాగ్ధానమును అది నెరవేర్చినది.

128. కొన్ని కొన్ని సార్లు, సువార్తను పాటలు పాడుట, ఆటలు ఆడుటతో వారు చూస్తారు. దేవుడు తెచ్చినట్లుగా అది వారికి అవసరం లేదు. అయితే, ఆయన తన కుమారుని అనుగ్రహించునను వాగ్ధానం నెర వేరినది. అదెంతో మీకు తెలుసా? ఆయనను చంపేంత వరకు కూడా వారు విడిచిపెట్టారు. వీధిలో త్రొక్కినట్లుగా చనిపోవు వరకు ఆయనను వదిలి వేశారు. ఈ రోజు వీధులలో ఆయనను త్రొక్కినట్లుగా ఆయనను చేస్తున్నారు. అయితే ఆయన ఏమై యుండవలసియున్నదో అదే ఆయన నెరవేర్చాడు. దేవుడు లోకమునకు వాగ్ధానము చేసిన బహుమానం ఆయన.

129. ఈ రాత్రి నా హృదయములోకి ఒక రక్షకునిగా నేను ఆయనను స్వీకరిస్తాను. అది నా యొక్క మరణ చాయలలోనైనా, అది మరేదైనా నేను అందులో నడుస్తాను. నా జీవితమును ఆయనకు వాగ్ధానము చేసికున్నాను. నేను దానిని ఆయనకు యివ్వగోరుచున్నాను. నేను ఎందులోకి వెళ్ళవలసి నప్పటికి, నేను మరణములోకి వెళ్ళ వలసియున్నప్పటికి, నేను కాల్చివేయబడ బోవుచున్నప్పటికి, నేను "పిచ్చివాడ" నని హేళనచేయబడినప్పటికి, మిగతా క్రైస్తవ సంఘాలు మొదలైన వాటిచేత నేను వెలివేయబడినప్పటికి, యిక

మరేది సంభవించినప్పటికి, నేను....నా హృదయంలో పెట్టుకొనే దేవుని యొక్క బహుమతి అది. అది ఆయనే నాకిచ్చాడు, నేను దానిని ఆయన యొద్దకే తీసికొనివెళ్ళవలెనని కోరుచున్నాను.

130. సరిగ్గా సరిపడు బహుమతులను గూర్చి నేను మాట్లాడాను, అది తగిన బహుమతి, ఎందుకనగా ఆ చిన్న ఆడపిల్ల...ఆమె చిన్న ఆడపిల్ల, ఒక చిన్న తల్లి (కాబోతున్నది). తగిన బహుమతియగు చిన్న బొమ్మ అది. సృష్టికర్తయైన దేవుడు తన యొక్క సృష్టికి యివ్వగల్గినది. తానున్న స్థితి నుండి రక్షించగల రక్షకుడై ఆయన యుండెను. ఈ రాత్రి మనం క్రిస్మస్‌ను సమీపించుచుండగా ఇపుడు మరియు క్రిస్మస్‌కు మధ్య మనము వినెడి ఆఖరి వర్తమానము, యిదేనని నేను ఊహిస్తున్నాను, ఒకవేళ రేడియో ద్వారా ఒకరి వర్తమానం కానట్లయితే.

131. క్రీస్తునందు విశ్వాసముంచుట వలన నిత్యజీవము మరియు పరిశుద్ధాత్మను పొందుకొనుటను (యను) దేవుడు మనకు వాగ్ధానము చేసిన బహుమతిని, ఈ రాత్రి మనము అంగీకరించామా, యని నేను ఆశ్చర్యపడు చున్నాను. నీవు అలాగుకానట్లయితే, దేవుని యొక్క నిజమైన, సత్యమైన క్రిస్మస్ బహుమతిని నీవు అంగీకరించగోరినట్లయితే నీవు నీ చెయ్యి పైకెత్తి "సహోదరుడా, బ్రెన్‌హాం, నాకు-నాకు తెలియదు. నేను-నేను కొన్నిసార్లు (ఒకప్పుడు) దానిని నమ్మియుంటిని. నేను చేయవలసినవేవో నేను గమనించితిని. నేనొక విధముగా కొంచెం అనుమానంలో ఉన్నాను". అని చెప్పగలవా? వద్దు-స్నేహితులారా, ఎన్నడు దానిని అనుమానపడవద్దు.

132. చూశారా, అది-ఇప్పుడది అనుమానించుటకు ఎంతో ఆలస్యమైపోయినది. దానిని గూర్చి నిజమైన నిశ్చయతనే కల్గియుందాము. "సహోదరుడా, బ్రెన్‌హామ్, నా కొరకు ప్రార్థించు. నాకు కావలసియున్నది... లోకమునకు దేవుని యొక్క బహుమతి యేసుక్రీస్తు. నేను-నేను-నాకు ఇది నిజమైన క్రిస్మస్ కావలయునని నేను కోరుచున్నాను. నా హృదయంలో పరిశుద్ధాత్మను నేను అంగీకరించుచున్నాను. జీవితములోని అన్ని తుఫానులలో అది నాకు ఉయ్యాలమాదిరిగా సావధానపరచగలదు. ఒకానొక దినమున నిత్యజీవము యొక్క ఈ బహుమతిలో ఆయన సన్నిధానమునకు

నేను రాగలను. ఆ ఆధారముపైన ఆయన నన్ను అంగీకరించును. ఆయన చేయునటువంటి ఒకే ఒక మార్గమది.

133. మంచిది. ఈ రాత్రి సరియైన బహుమతి నీ యొద్దనున్నదా? సరియైన విధమగు వైఖరియున్నదా? "తండ్రీ, నీవు ఎక్కడకు వెళ్తే అక్కడకు నిన్ను వెంబడిస్తాను. నీవు "చేయ్" అని ఏది చెప్పినా నేనది చేస్తాను. "చేయుము" అని నీ వాక్యము ఏది చెప్తే నేనది చేస్తాను. అవునయ్యా. ఎవరేమి చెప్పినను నాకనవసరం. నేనది చేయబోతున్నాను. ఎందుకనగా నాకు నీ కానుక కావాలి, అది జీవము. మరియు క్రీస్తే వాక్యమైయున్నాడు.

134. వాక్యమంతయు నీవు నమ్మకపోయినట్లైతే, "సరే, నాకు తెలియదు నేను-నేనది నమ్ముతున్నాను...యిది, నేనది నమ్ముతున్నాను, అయితే దీనితో నేను వెళ్ళలేను, దానితో నేను వెళ్ళలేను" అని చెప్తే, వెళ్ళి పోయిన ఆ డెబ్బయిమందివలె నీవున్నావు. వాక్యమంతయు వారు నమ్మలేదు, మరియు క్రీస్తును ఆయన యొక్క సంపూర్ణ దైవత్వంలో మరియు పరిచర్యలో స్వీకరించలేదు, ఆయన నీ కొరకై చనిపోయినట్లుగా వారు చనిపోవుటకు సిద్ధపడరు.

135. తరువాత మీరు మీ యొక్క తలలువంచి, మీ చేతులు పైకెత్తి "నాకై ప్రార్థించుడి" అది చెప్తారా? దేవుడు మిమ్ములను దీవించును. దేవుడు మిమ్ములను దీవించును. దేవుడు మిమ్ములను దీవించును. చిన్న బాలికా, దేవుడు నిన్ను దీవించును. ఓ! దేవుడు నిన్ను దీవించును. అవును, నేను నీ చేతిని చూస్తున్నాను. ప్రభువు నిన్ను తప్పక దీవించును. లోకానికి దేవుడు పంపిన ఈ చిన్న బహుమతియగు క్రీస్తు, అది గుర్తించబడినది. జ్ఞాని దానిని గుర్తింపజేశాడు. ఆయన స్వంత జీవితం దానిని గుర్తింపచేసినది. ఆయన యొక్క మరణము గుర్తింపజేసినది, ఆయన పునరుద్ధానము దానిని గుర్తింపజేసినది. నీ యొక్క అంగీకారము దానిని గుర్తింపజేసినది. నీవు ఆయనవాడవని, ఆయన నీవాడని ఆయనకు ఆయనే నీతో గుర్తింపజేసి కున్నాడు. నీవు నిజము కానట్లయితే...గమనిస్తున్నారా, ఈ యొక్క క్రిస్మస్ కాలంలో నీలో పనిచేయుచున్న దేవుని యొక్క ఆత్మ స్పందన, యిపుడే నీలోపలకు వచ్చునుగాక.

136. పరలోకపుతండ్రీ, వీధుల్లో త్రొక్కె చెత్తవలె మేము ఊగులాడు చుండగా, అతనికి ఎవరునూ ఎలాంటి ఉపయుక్తముకాలేదు. లోకము నేరుగా వారి యొక్క బుద్ధిహీనమైన సిద్ధపాటులోనికి వెళ్ళిపోయినది, ప్రభువా యీ రాత్రివారు అలాగేయున్నారు. కొన్నిసార్లు మేము త్రొక్కెడి వస్తువుగానే అనుకుంటాము. అయితే మేము కానుకను అంగీకరించియుంటిమి. కాబట్టి తండ్రి, ఈ చనిపోవుచున్న లోకమునకు, ఒక సజీవమైన కానుకను మాకు నీవు దయచేయుమని మేము ప్రార్ధన చేయుచున్నాము. ఆయన ఆయనే యగు ఆయన అద్వితీయకుమారుడు దిగివచ్చి, మానవుడాయెను. ఆ యొక్క దేవుని వరమే కావాలని యిక్కడున్న అనేకమంది తమ చేతులెత్తారు. చివరకువారు లేనంతగా...ఆయన ఎంతో అధముడుగా తగ్గించుకొనెను. ఆయన ఎంతో దీనుడుగాను, దీనుడుగాను ఆయన వచ్చెను. జన్మించుటకు, చివరకు వారికి పడక గుడ్డకూడా లేకుండెను. ఒక–ఒక–ఒక ఆవు...లేదా ఒక గుర్రం లేక ఒక దానికి, దాని ప్రక్కనే పశులతొట్టి పెట్టవలసియుంటుంది. (ఒక జంతువు) మానవులు అక్కడ ఆ స్థితిలోకి చేరిరి ఆయన–ఆయన పశులతొట్టిలో, అనగా అక్కడ బేత్లెహేములో కొండ ప్రక్కగనే పాతదైన ఒక చిన్న పశులశాలలోకి ఆయనవచ్చెను. ఎక్కడైతే అనేకమైన సంవత్సరాల క్రితం వేశ్యకుమారుడైన ఒకరు దానిని కనుగొన్నాడో, అట్టి చిన్న పట్టణములోనికి ఆయన వచ్చెను.

137. ప్రభువా, ఒకానొక రాత్రిలో, చలి రాత్రిలో ఆయనతో "రబ్బీ", ఈ రాత్రి నీవు బసచేయు యింటికి వస్తాము" అని చెప్పయుండినటుల మేము కనుగొన్నాము.

138. సరే పక్షులకు గూళ్ళు, మరియు–మరియు నక్కలకు బొరియ లున్నవి, అయితే నాకు–నాకు– నాకు లేవు...చివరకు తలదాచుకొనుటకైనను స్థలము లేదు" అని ఆయన చెప్పెను. అలాగున వారు, వీధిలోని త్రొక్కెడి వస్తువుగా ఆయన మరణించుటనట్లు చేసిరి.

139. పరలోకపు తండ్రీ, క్రైస్తవుడు–ఈరోజునయున్న ప్రజలు చూడ గలుగుచున్నారా?– ఆయొక్క ఘనమైన బహుమతిని చూడగల్గుచున్నారా? ఇక్కడ చాలా మంది, ఈ రాత్రి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారు చేతులు పైకెత్తారని నేను అనుకుంటున్నాను. వారు జ్ఞానులవలె యౌదురు

గాక! ఏమేమి జరగుచున్నదో కూడా మిగతా సభవారు చూచెదరుగాక! ఈ నక్షత్రము, ఈ యొక్క మర్మమైన ఈ వెలుగు, రెండు సంవత్సరాలు ఖగోళ పరశీలన కేంద్రాలను దాటివెళ్ళినది. ప్రజలు, నక్షత్రముల ద్వారా సమయమును (నాలుగు జాములు)గా అప్పుడు ఉంచిరి. ఎవరు కూడా, ఏ చరిత్రకారుడు కూడా అది వ్రాయలేదు. అందును గురించి ఎవరికి ఏది తెలియదు. అయినను అది అక్కడేయుండెను. ఈ జ్ఞానులు, వారి యొక్క సరియైన కానుకలతో నేరుగా అక్కడకే వారు నడిపించ బడిరి. ఇక్కడ ఈ రాత్రిలో ప్రస్తుతము ఉన్నటువంటి అదే వెలుగు ప్రతి యొక్కరి హృదయాలలోకి వచ్చునుగాక! ఎటువంటి ఉద్ధేశాలు లేకుండును గాక. ఎటువంటి ఇది, అది యుండకుండయుండునుగాక! జ్ఞానులవలె ఎవరు అది ఎరుగకయుందురుగాక అయితే ఆ యొక్క దేవుని కానుక, ఈ రాత్రిలో వారి జీవితాలను అభిషేకించునట్లుగా ఈ యొక్క పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలల హృదయాలలో ఒకటి స్థిర నివాసము ఏర్పరచు కొనునుగాక! అది ఈ రాత్రి నుండే వారు మార్చబడతారు. వారు ముందున్నట్లుగా యిక ఎన్నడు ఉండరు. వారు-వారు చెందిన సృష్టిగా యిప్పటి నుండి ఉంటారు. లోక కార్యకలాపాలలోకి వారు తిరిగి వెనుకకు వెళ్ళిపోక, ప్రక్కకు తిరిగి వెళ్ళిపోయిన జ్ఞానులవలె వారుయుందురుగాక (హేరోదు, రాజభవనం యొద్దకు) "వారు దేవుని చేత హెచ్చరించబడినవారై వేరొక మార్గమును వెళ్ళిరి". ప్రభువా, అనుగ్రహము చూపుము.

140. ఈ యొక్క రాత్రిలో యిక్కడ యున్న ప్రతి యొక్క జ్ఞానియైన పురుషుని కొరకు, బాలుని కొరకు లేక బాలిక కొరకు నేను ప్రార్థిస్తున్నాను... ఈ రాత్రి లోకకార్యములలోనికి వారు ప్రతి యొక్క స్త్రీ, పురుషుని కొరకు, ఈ రోజు మొదలుకొని మరల వెళ్ళకుందురుగాక, అట్టివారి కొరకు ప్రార్థన చేయుచున్నాను. అయితే, వారు జ్ఞానులు, మర్మమైయున్న ఈ చిన్న స్వరము, వారు చేతులు పైకెత్తి "అవును. నాకు దేవుని వరము కావాలి" అని చెప్పుటకు కారణమాయెను. వారు చేతులు పై కెత్తుటకు చేసినదే, వారికి పరిశుద్ధాత్మను అనుగ్రహించుట ద్వారా ఆయన మరణములో పాతిపెట్టబడుటలో మరియు పునరుద్ధానములో వారిని ఈ రాత్రి గుర్తింపజేయునుగాక. వారు ప్రక్కకు తిరుగుదురుగాక.

141. ప్రభువా, లోకముతో సమతూగుతున్న ఈ స్త్రీలకు, ఈ రాత్రి ఒక కఠినమైన కాలముగా వుండునుగాక! వారు తమ తలవెంట్రుకలు పెంచుకొని, మంచి స్త్రీలవలె వస్త్రధారణచేసికొని, ముఖములకురంగులు పూసుకొనుటను కృత్రిమమైన వాటిని తొలగించుకొందురుగాక... వారొక విధముగా (ఆరోగ్యంగా) ధీటుగా లేరని గుర్తింపొచున్నది, వారు...అక్కడ-అక్కడ యొక పొరపాటున్నది. ప్రభువా, ఈ రాత్రి, వారి యొక్క చేతులు పైకెత్తజేయుటకు కారణమైన ఈ మర్మమైన వెలుగు "ప్రభువా, లోక వ్యవహారముల నుండి ఈ రాత్రి నేను ప్రక్కకు తిరుగుచున్నావనివారు" చెప్పుదురుగాక.

142. ఈ నిజమైనది వారితో మాట్లాడి వారు ప్రక్కకు తిరుగుటకు, వారి భార్యలతో మాట్లాడునుగాక! మా యొక్క హృదయాలను తాకినటువంటి ఈ చిన్న వర్తమానము యొక్క దేవుని వెలుగు వలన, దేవుని చేత మేము హెచ్చరిక చేయబడినవారమై ప్రభువా, ఈ రాత్రి మేము ప్రక్కకు తిరిగి-మిగతా మీ జీవిత దినాలన్ని నీ కొరకై జీవించి, ఆ మరియొక మార్గములో నీతో కలసి యింటికి వచ్చెదము గాక. ప్రభువా, అనుగ్రహముచూపుము. తండ్రీ నిన్ను అంగీకరించి, నీ యందు నమ్మికయుంచినటువంటి యిక్కడున్న ప్రతి క్రైస్తవుని, ఈ రాత్రి మంచి క్రైస్తవులుగా చేయుము. క్రైస్తవ జీవితం జీవించాలని వారు ప్రయత్నిం చారు. అయితే ఈ రాత్రి వారు ప్రక్కకు తిరిగినవారై ఈ బహుమానమును స్వీకరించుదురుగాక.

143. ఓ, దేవా, అది-అది అది తృణీకరించబడిన మార్గము. స్త్రీలు "పాతకాలపు సాంప్రదాయము గలవారని" పిలువబడతారు, రకరకాలుగా వారు పిలువబడతారు. పురుషులు "మత పిచ్చి" అని అంటారు. అయితే మేము-మేము సంసిద్ధమే ప్రభువా.

144. పరిశుద్ధాత్ముడా, యిప్పుడే మమ్మును ప్రక్కకు త్రిప్పుము. ప్రభువా, నన్ను ప్రక్కకు త్రిప్పుము. నీకు దూరముగా నడిపించు ఏ మార్గమైనను నాకు-నాకు నాకది అవసరంలేదు. ప్రభువా, నేను వెళ్ళుటకు నీవు అనుమ తించిన, అదే మార్గమున నేను-నేను-నేను వెళ్తాను. నీవు మృతుడవు కావు, సజీవుడని భూమిపైన నిన్ను గుర్తింపజేయు పరిపూర్ణమైనదే

నా హృదయానికి కానుకగా నాకు కావాలి.

145. నీవు సజీవులకే దేవుడవు మృతుల దేవుడవు కాదు. మృతులు చుట్టుప్రక్కల ఈగలతో, తుండీగలతో కప్పివేయబడ్డారు. క్రిములు ఉత్పన్న మౌతు, మరిన్ని తుండీగలతో కప్పివేయబడ్డారు. ఏవిధముగా యనగా మనుష్యుడు, తన మొదటి త్రాగుడు అనుభవంతోయున్నట్లుగా, తన ప్రప్రథమ సిగరెట్టు త్రాగినట్లుగా, తన మొదటి అబద్ధం చెప్పినట్లుగా, మొదటిసారిగా మరొకరి  భార్యతో బయటకు వెళ్ళి పోయినట్లుగా, లేక భార్య, మరొకరి భర్తతో బయటకు వెళ్ళినట్లుగా లేక తప్పుడుకార్యాలను తాము చేసినట్లుగా యుండును. ఏలాగనగా తుండీగలు వారిని కొట్టిన రీతిగా యుండును, మరియు అది...వారు-వారు దానిచేత ఆక్రమించబడియుంటారు...మురికి తోను ఈగలతోను వెళ్తారు. ఎందుచేతననగా లోపలనున్న చనిపోయిన ప్రాణం పైన అదియున్నది. అపవిత్రాత్మలు వెళ్ళిపోతవి. అవిత్రాత్మలు, అతడు ఒక దానిని చేయుటకు కారణమౌతవి. మరియు మరియొకటి వచ్చును. ఇంకొకటి అతడు చేయుటకు అతనిని పిలుచును. ఎందుకనగా వారు యిది చేశారు కనుక.

146. దేవా, వారు ప్రక్కకు తిరిగి జీవమునొద్దకు వచ్చెదరుగాక, వారు లేచెదరుగాక, నిత్యజీవము వరములతో దేవుని దూతలు దిగివచ్చి ప్రభువా, విజయమునుండి విజయానికి వెళ్ళుదురుగాక. తండ్రీ, అనుగ్రహము చూపుము. దేవునిచేత హెచ్చరిక చేయబడినవారమై యేసు భువిపైకి తిరిగి రానైయున్నాడని ఎరిగినవారమై లోకకార్యములనుండి, లోక కోర్కెల నుండి ఈ రాత్రి మేము ప్రక్కకు తిరిగితిమి. మేము ఎదురు చూచుచున్న  ఆ నిత్యజీవమును, ఈ రాత్రి ఘనమైన పరిశుద్ధాత్మ మాకు అనుగ్రహించునుగాక! ప్రభువా, దయచేయుము, మేము-మేము యేసుక్రీస్తు నామములో వాటిని అడుగుచుండగా ఈ ఆశీర్వాదములు మాకు దయ చేయుమని మేము ప్రార్థించుచున్నాము.

మనము తలలు వంచియుండగా :

147. చాలా కాలము క్రితము జ్ఞానులు అక్కడకు వచ్చిరి...ఆ వెలుగును వెంబడించిరి...వారు సంపూర్ణమైన వెలుగును కనుగొనిరి, ఈ

రాత్రి నీ చేయిని పైకెత్తునటుల చేసిన ఆ చిన్న వెలుగు లేక ఒక వేళ నీవు ఎత్తకపోవచ్చును, అది నిన్ను తాకెను. అయితే, నీవు కనీసము నీ చేయి పైకెత్తలేదు, ఆ సంపూర్ణమైన వెలుగునొద్దకు ఒక వేళ ఆ వెలుగు నిన్ను నడిపించునుగాక!.

సమర్పించుకొనిన ఒక చిన్న కూటముగా, కొద్దిగా మన మందరము నిలబడదాము.

148. ఈ రాత్రి యిక్కడ మన యొక్క చిన్న హృదయాలను క్రీస్తుకు ఒక నివాస స్థలముగా చేద్దాము. ఈ రాత్రి నా యొక్క వింతైన చిన్న కథను కాలినడకను జ్ఞాపకముంచుకొనుడి. నిజముగా ఈ రాత్రిలో యేసుక్రీస్తు వీధిలోని త్రొక్కెడి త్రోవగా ఉన్నాడు. అవునది నిజమేనా? ఆయన-ఆయన వీధిలోని త్రొక్కెడి త్రోవగా యున్నాడు. ఓ! అవును, "మేమాయనను సేవిస్తు న్నాము" అని అంటారు. నిజమే! ప్రత్యేక ఆకర్షణ అంతా (మాయమబ్బు) భాహ్యాశోభయంతా, అదంతా ఆయన కాదు. అది ఆయన కాదు సుమా! ఈ బహుమతిని, ఈ బొమ్మను కాదు కాని జీవమును తీసికొనివచ్చుటకై ఆయనే చనిపోవలసివచ్చెను. అది చేయుటకై, నీ యొద్దకు వచ్చుట కొరకై ఆయన చనిపోవలసియుండెను. ఆయన నీ యొద్దకు వచ్చుటకు అది ఒక్కటే మార్గము. ఆయన అలాగే, యిక్కడకు వచ్చి ఒక సంపూర్ణుడైన మానవుడు కాలేదు. ఆవిధంగా ఆయన అది చేయలేదు. అది చేయుటకు ఆయన చనిపోవలసియుండెను. దేవుని యొక్క కానుకను నీ యొద్దకు తెచ్చుటకు అదే ఆయన చేయవలసియుండెను. అలాగున-తన యొక్క బాలికనొద్దకు చిన్నబొమ్మను తెచ్చుటకు తిరుగువాడు చనిపోవలసివచ్చెను. దేవుని నీ యొద్దకు తెచ్చుటకు ఏసు చనిపోవలసివచ్చెను. ఈ రాత్రి దానిని మనము అంగీకరించవలియున్నది. మనం తలలు వంచియుండగా, నేను నమ్ముతున్నాను...ఇప్పుడే మన చేతులు దేవునివైపు ఎత్తి, ఈ రాత్రి యిక్కడే మన బ్రతుకులు నూతనముగా సమర్పించుకుందాము..

149. ఓ కృపగల దేవా, మాకు-నీ కానుక కావలసియున్నది. నేను-నేను యిక్కడనేయున్నాను. ప్రభువా, ఈ క్రిస్మస్ సందర్భములో, భూమివైపు చూచి ఈ దినము యొక్క తళుకుబెళుకులు బాహ్యాశోభను చూస్తున్న ప్పుడు,

నేను–నేను–ఆ దూరానున్న ఈ లవొదికయ కాలమును చూడగలుగు చున్నాను. నీ సంఘమునకు బయట నీవున్నావు. నీవు తృణీకరించబడిన వానిగియున్నావు. నీ స్వంత సంఘమునకు నీ స్వంత ప్రజలకు నీవు పరాయివాడుగా ఉన్నావు. నీవు–నీవు– నీవు ఉపేక్షించబడ్డావు. ఒక–ఒక పరాయివాడుగా ఒక నిరాకరించబడినవాడౌతాడు. నీవు నీ స్వంత సంఘము చేత నీవు నిరాకరించబడితివి. నీ స్వంత ప్రజలచేత నీవు తృణీకరించబడి తివి. ప్రభువా, నీవు వారికి అవసరం లేదు, వీధిలోని దేశదిమ్మరివలె వారు నన్ను విడిచిపెట్టిరి. దేవా, దేవా, దేవుని యొక్క కానుకను, నీవే మా యొద్దకు తెచ్చుటకై నీవే–నీవే మరణించుటకు వెళ్ళిపోతివి. ప్రభువా, దానిని మేము వినయముతో అంగీకరిస్తున్నాము. నీవు మా హృదయాలను, బ్రతుకు లను యిపుడే నింపమని, నేను ప్రార్థిస్తున్నాను. ఈ రాత్రి మొదలుకొని మమ్ములను ప్రక్కకు త్రిప్పుము. మరియు మాకు మేముగా నీకు అర్పణ చేసుకొనుచుండగా మేము నీకు సంపూర్ణులమై యుండెదముగాక!.

150. ప్రభువా, నన్ను స్వీకరించుము. జీవితంలో నేను చేసినవి, అనేకములైన తప్పులున్నవి. ప్రియమైన దేవా, నేను–నేను–నేను ఎక్కడైతే సువార్త ప్రకటించబడుచున్నదో చివరకు ఎక్కడైతే మాపై ప్రకాశించిన ఒక ఘనమైన వెలుగుగా నీవు యిక్కడ యుండుట మేము చూచితిమో, అట్టి పవిత్ర స్థలములో నేను యిక్కడ నిలబడియున్నాను. ప్రభువా, ఇందుకై మేమెంతో కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాము. క్రొత్త పేజీలు త్రిప్పినట్లు– లోకంవలె కాక నేను–నేను యీ క్రిస్మస్‌లో సమర్పణ చేసుకుంటున్నాను. ప్రభువా, నేను–నేను యిప్పుడే నీ కుమారుని అంగీకరించగోరుచున్నాను. ప్రభువా, నేను–నేను నీ కానుకని అంగీకరించగోరుచున్నాను.

151. క్రీస్తు ద్వారా నిత్యజీవము యొక్క కానుకను నేను అంగీకరించగోరుచున్నాను. ప్రభువా, నిజముగా నా కొరకైన క్రీస్తు యొక్క కానుకను ఆయనకై యితరులను సంపాదించుటకై నేను అంగీకరించ గోరుచున్నాను. ఒకరి కొరకు నేను వెళ్తాను.

152. చిన్న యింటి ఇల్లాలును, ఎంతో దీనురాలుగాను, ఆదరణగల దానిగాను చేయుము. తద్వారా ఆమె యితరులను నీయొద్దకు నడిపించును.

నీవు ఆమెకు యిచ్చినటువంటి స్త్రీ సంబంధమైన ఆ చిన్న స్త్రీ వంటి కానుక ఇరుగు పొరుగు వారు ఆమెను చూచి-ఆమె వలెయుండునట్లుగా ఆమె ఎంతగానో స్త్రీవలె యుండునుగాక.

153. దుకాణదారుడైన పురుషుడు, అతడెవరైనప్పటికి, ప్రభువా! ఇతరులు అతనిని చూచునట్లుగా క్రీస్తువంటి దీనునిగా చేయుము. వారెక్కడ బయటనిలబడియుంటారో మాకు తెలియదు. తండ్రీ, ఘనమైన పురాతన రాజమార్గమును విడచిపెట్టుటకు మేము ఎన్నడు ఇష్టపడము. అయితే, మేము వెనుకకు వాలుతాము, ముందుకు వంగుతాము. ఒక ఆత్మను సంపాదించుకొనుటకు ప్రతిచోటకు మేము వెళ్ళుతాము. ప్రభువా, అది మా దాపులో నుంచమని మేము ప్రార్థన చేయుచున్నాము. ఈ రాత్రిలో మమ్ములను మేము సమర్పణ చేసికొనుచుండగా ఆవిధముగా జీవించుటకు ఆశించు ప్రజలకు-జీవమును దయచేయుము. ఈ రాత్రి మమ్ములను మేము నీకు అర్పణ చేసికుంటూ, యేసుక్రీస్తు నామములో, ఆమేన్.

ఇపుడు తిరిగి మీరు మీ తలలు వంచుకున్నట్లయితే మీలో ఒక్కొక్కరికి చాలా సంతోషకరమైన క్రిస్మస్ శుభములు.

154. ప్రప్రథమమైనది, ఒక్కటే యొక్కటియైనది, అసలైనది యగు యేసుక్రీస్తు యగు గంభీరమైన క్రిస్మస్ కానుక మీ హృదయాములలో ఈ రాత్రి తాజాగా యుండునుగాక! పరిశుద్ధాత్మ మీ హృదయముల లోనికి వచ్చి దేవుని యొద్ద నుండి వచ్చు విషయాలను, పరిచర్య వరలములను మీకు తెచ్చునుగాక! మీరు....శ్రేష్ఠమైన జీవితము జీవించుటకు మీకై ఒక కానుకను తెచ్చునుగాక. అదే నాకు కావలసియున్నది. మిగతా అన్ని వరములకంటె, స్వస్థత వరములు, ప్రవచనవరములు వాటన్నిటికంటె జయజీవితమును నాకిమ్ము, మాధుర్యమైనవానిగా జీవించుటకై క్రీస్తు యేసే నాకు చాలు. నేను ఏ జీవితం జీవించవలసియున్నదో, అట్టి జీవితమును నేను జీవించెదనుగాక. ఇతరులు తెలుసుకొనగలందులకై నేను జీవించగోరుతాను. అదే అదే క్రిస్మస్ సందర్భంలో నా యొక్క అభిలాష. అదే మీ ఆశకై యుండాలని నేను ప్రార్థిస్తాను.

155. ఇపుడు మనము సంఘకాపరి యొద్ద నుండి ఒక మాట తీసుకొని వీడ్కోలు పొందుకుందాము. దేవుడు మిమ్ములను దీవించును. బుధవారం రాత్రికి మిమ్ములను చూస్తాము. అంతవరకు దేవుడు మిమ్ములను దీవించును.

# దేవుని యొక్క వరములు ఎల్లప్పుడు వాటి స్థానములను కనుగొంటాయి

## (God's Gifts Always Find Their Places)

**సంపుటి 6 సంఖ్య 13**

**63-1222**

**"దేవుని యొక్క వరములు ఎల్లప్పుడు వాటి స్తానములను కనుగొంటాయి"** అను ఈ వర్తమానమును అమెరికాదేశములోని ఇండియానా రాష్ట్రములో గల జఫర్‌సన్‌విల్ పట్టణములోనున్న బ్రెన్‌హాం టెబర్నికల్ నందు 1963వ సంవత్సరము డిసెంబర్ 22వ తేది ఆదివారము సాయంకాలవేళలో సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారు ప్రసంగించియుండిరి. టేపు నంబర్ 63-1222, వ్యవధి 1 గంట, మరియు 30 నిమిషములు. నోట పలికిన వర్తమానమును ముద్రించబడిన పుటలపైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతి యొక్క ప్రయత్నము చేయబడినది. మరియు ఈ వర్తమానమును ఉన్నది ఉన్నట్టుగా ముద్రించబడి **Voice of God Recordings** వారిచే ఉచితంగా పంచిపెట్టబడుచున్నది.

విశ్వాసులు ఇచ్చిన స్వేచ్ఛార్పణల సహాయము ద్వారా ఈ పుస్తకము లభ్యమగుచున్నది.

మొదటి ప్రచురణ 2012

**VOICE OF GOD RECORDINGS**

**P.O. Box 950, Jeffersonville,**

**Indiana 47131 U.S.A.**

## Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.

For more information or for other available material, please contact:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org